# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త

మంగళవారం 27, మే 2025 16 పేజీలు





## రిజిస్ట్రేషన్ శాఖలో అవినీతి తిమింగలం

**లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ అరుణ**

**బ్రోకర్లు, డాక్యుమెంట్ రైటర్లే ఏజంట్లు**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త

**మాడ్ ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టుల సంచలన లేఖలు విడుదల**

**అగ్రనేత కేశవరావును పట్టుకుని కాల్చి చంపారు**

**మా నాయకుడిని కాపాడుకోవడంలో మేము విఫలం అయ్యాం**

**పథకం ప్రకారమే సెర్చ్ ఆపరేషన్**

**20వేల మంది బలగాలు చుట్టుముట్టాయి**

**10 గంటల్లో ఐదు సార్లు ఎదురుకాల్పులు జరిగాయి**

**మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి వికల్ప్**

## ద్రోహులు ఇచ్చిన సమాచారంతోనే..

# ఎన్‌కౌంటర్

చర్ల, ప్రభాతవార్త : ఈ నెల 21న నారాయణపూర్ జిల్లా మాడ్ ఏరియాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతో సహా 26 మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో హతమైన సంఘటన తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌పై ఇప్పటికే భిన్న కథనాలు వినిపించాయి. కాగా ... ఎన్‌కౌంటర్ జరిగిన ఐదు రోజుల తరువాత మావోయిస్టులు పత్రికలకు సంచలన లేఖ విడుదల చేశారు. మావోయిస్టు కేంద్ర అధికార ప్రతినిధి వికల్ప్ పేరిట విడుదల అయిన లేఖలో పలు విధాలుగా పేర్కొన్నారు. మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావును సజీవంగా పట్టుకుని కాల్చి చంపారని, మా నాయకుడిని కాపాడుకోవడంలో మేము విఫలమయ్యామని ఆరు నెలలుగా మాడ్ ప్రాంతంలో కేశవరావు ఉన్నట్లు నిఘా వర్గాలకు సమాచారం ఉందన్నారు.




16 లో..

## లైసెన్సుడ్ సర్వేయర్ల శిక్షణా తరగతులు ప్రారంభించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కొత్తగూడెం, మే 26 – ప్రభాతవార్త: కొత్తగూడెం యూనివర్సిటీ ఆఫ్ మైనింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన లైసెన్సు సర్వేయర్ల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం















## కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై కేంద్ర బృందం ఆకస్మిక తనిఖీ

**ఉపాధి హామీ కూలీలతో స్వయంగా మాట్లాడిన కేంద్ర బృందం**

**స్వయం సహాయక సంఘాల రుణాల తీరుపై డ్వాక్రా మహిళలతో చర్చించిన బృందం సభ్యులు**







# రిజిస్ట్రేషన్ శాఖలో అవినీతి తిమింగలం

**లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్ అరుణ**

**బ్రోకర్లు, డాక్యుమెంట్ రైటర్లే ఏజంట్లు**



**ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త**

రిజిస్ట్రేషన్ శాఖలో అవినీతి తిమింగలం ఏసీబీకి చిక్కింది. బ్రోకర్లు, గ్రామాల్లో ఏజంట్లు డాక్యుమెంట్ రైటర్ల ద్వారా ముడుపులు దండుకుంటూ అవినీతి నిరోధక శాఖకు చిక్కి తన శాఖకే మాయని మచ్చగా నిలిచింది ఖమ్మం రూరల్ సబ్ రిజిస్టార్ అరుణ. ఎనిమిది నెలల క్రితం మహబూబాబాద్ జిల్లా వర్ధన్నపేట నుంచి బదిలీపై వచ్చి ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ గా బాధ్యతలు చేపట్టింది. వచ్చిన నాటి నుంచి నాలుగు చేతుల దండుకోవడం ప్రారంభించింది. కార్యాలయంలో ఉండే ఒకరిద్దరూ ద్వారా బ్రోకర్లను నియమించుకున్నారు. మరికొంతమంది డాక్యుమెంట్ రైటర్లను కలెక్షన్ ఏజంట్లుగా నియమించుకుంది. వీరి ద్వారా కార్యాలయంకు రిజిస్ట్రేషన్ కు వచ్చే వారి వద్ద నుంచి భారీ ఎత్తున ముడుపులు దండుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా ప్లాట్ల రిజిస్ట్రేషన్ ల విషయంలో నానా రకాలుగా కొర్రీలు పెట్టి, లంచాలు కు పాల్పడింది. రిజిస్ట్రేషన్ కు అయ్యే ఖర్చు మొత్తం ఎంత ఉంటే, అదే స్థాయిలో ప్రతి ప్లాట్ కు లంచం ఇవ్వాలని డిమాండ్ చేసేది. ఎదులాపురం గ్రామ పంచాయతీ మున్సిపాలిటీ గా మారడం, ఖమ్మం రూరల్ తో పాటు దీని పరిధిలో ఉండే పక్కన మండలల్లోనూ ముడుపులు తీసుకుని, గ్రామ కంఠం భూములు సైతం రిజిస్ట్రేషన్ లు చేసినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముడుపులు ఇస్తే చాలు ఎలాంటి ప్లాట్ నైనా రిజిస్ట్రేషన్ చేసేది. లంచం ఇవ్వకుండా ఆన్లైన్ స్లాట్ బుక్ చేసుకున్న వారిని తిరిగి వెనుకకు పంపేది. దింతో దరఖాస్తుదారులు కార్యాలయం చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతుండే వారు. చివరకు సోమవారం ఏసీబీకి చిక్కడంతో ఆమె పాపం పండింది.

# కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై కేంద్ర బృందం ఆకస్మిక తనిఖీ

**ఉపాధి హామీ కూలీలతో స్వయంగా మాట్లాడిన కేంద్ర బృందం**

**స్వయం సహాయక సంఘాల రుణాల తీరుపై డ్వాక్రా మహిళలతో చర్చించిన బృందం సభ్యులు**

**నర్సరీలను రెవెన్యూ ప్లాంటేషన్ పరిశీలించిన బృందం**



**చంద్రుగొండ ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వాల పథకాల అమలు తీరును పరిశీలించేందుకు కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ న్యూఢిల్లీ అధికారులు అమిత్ కుమార్, రాకేష్ కుమార్, బృందం సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలంలోని తిప్పనపల్లి, రావికంపాడు, గ్రామాల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా గ్రామ పంచాయితీ కార్యాలయంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఐకెపి మహిళా సంఘాలతో, జాతీయ ఉపాధి హామీ పథకం కూలీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బృందం సభ్యులు ముందుగా ఐకెపి మహిళలతో సమావేశం నిర్వహించి ఐకెపి ద్వారా రుణాలను ఎలా పొందుతున్నారు. పొందిన రుణాలను ఏరకంగా సద్వినియోగం చేసుకుంటున్నారు అనే విషయంపై మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ.. ముందుగా పది మంది సభ్యులుగా ఏర్పడి కొంత రుణాన్ని పొదుపు చేసుకోవడం జరుగుతుందని పొదుపు చేసుకున్న తర్వాత ముందుగా బ్యాంకుల ద్వారా రుణాలను పొందడం జరుగుతుందన్నారు. పొందిన రుణాల ద్వారా వ్యవసాయ ఆధారిత పనిముట్లు, కోళ్ల ఫారాలు, చిల్లి మిషన్లు, టెంట్ హౌస్ లు, ఏర్పాటు చేసుకొని, వాటి ద్వారా వచ్చిన ఆదాయంతో కుటుంబ పోషణ తో పాటు బ్యాంకు రుణాలను తీర్చుకుంటూ జీవన ఉపాధి పొందుతున్నామన్నారు. ముఖ్యంగా డ్వాక్రా మహిళ సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునే అవకాశం కల్పించాలని బృందం సభ్యులను కోరారు వారు వెంటనే స్పందించి వారి వినితని స్వీకరించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మార్కెంగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకం ద్వారా మీకు ఎంత లబ్ధి చేకోరుతుంది. మీకు ఎలాంటి వసతులు కల్పిస్తున్నారు. మీకు ఎంత డబ్బులు ఇస్తున్నారు. మీకు ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు మాట్లాడుతూ... తమకు ఉపాధి హామీ పథకం ద్వారా జాబ్ కార్డు ఉన్నవారికి వంద రోజులు పని కల్పిస్తున్నారని. ప్రతిరోజు 250 తమ అకౌంట్లో జమ అవుతున్నాయన్నారు. నెల రోజుల నుంచి కూలీ డబ్బులు పడటం లేదని గతంలో వారానికి ఒకసారి ఎకౌంట్లో పడేవని అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అధికారులు ఉపాధి హామీ పథకం పనిచేసే ప్రదేశంలో అన్ని వసతులు కల్పిస్తున్నారా..? పనుల డబ్బులు ఎలా ఇస్తున్నారు. అని అడిగిన ప్రశ్నకు కూలీలు ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. గతంలో టెంట్లు, మంచినీరు, గడ్డపాలుగు, పారా, మెడికల్ కిట్లు, ప్రభుత్వ ఇచ్చేదని. కానీ ఇప్పుడు అవి ఏమి ఇవ్వడం లేదని తెలిపారు. కనీసం ఉపాధి హామీ పథకం వద్ద పిల్లలకు పాలు ఇవ్వాలన్న కుదరని పరిస్థితి నెలకొందని బృందం సభ్యులకు తెలిపారు. నెల రోజులుగా పని డబ్బులు వేయడం లేదని తెలిపారు. అన్ని సానుకూలంగా నిన్న బృందం సభ్యులు తమ సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. అనంతరం గ్రామంలో ఉన్న నర్సరీలను, రెవెన్యూ ప్లాంటేషన్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీ.ఆర్.డీ.వో పిడి విద్యాచందన, జెడ్పి సీఈవో నాగలక్ష్మి, ఈజీఎస్ అదనపు పిడి రవి, అంబుడ్స్ మెన్ నాగ ప్రకాష్, ఎంపీడీవో బయ్యారపు అశోక్, ఏపీవో శ్రీను, ఏఈ శ్రీనివాసు, సెక్రటరీలు శివ నారాయణ, నాగేశ్వరరావు, పాల్గొన్నారు.



# ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

**కొత్తగూడెం, మే 26 - ప్రభాతవార్త:**



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

**- గ్రీవెన్స్ లో కొన్ని ఫిర్యాదులు...**

1. లక్ష్మీదదేవిపల్లి మండలం గట్టుమల్లవరం గ్రామపంచాయతీలో నివాసం ఉంటున్న లింగం నితిక్ రెడ్డి వికలాంగుడు అయిన తనకు వికలాంగుల పింఛను మంజూరు కొరకు చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం డిఆర్డిఓకు ఎండార్స్ చేయడం జరిగింది.

2. పాల్వంచ చెందిన జక్కుల రాము ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్నానని అన్ని అర్హతలు ఉన్నప్పటికీ తన యొక్క దరఖాస్తు తిరస్కరించారని, వికలాంగుడు అయిన తనకు వికలాంగుల కోటాలో రుణం ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పాల్వంచ మున్సిపల్ కమిషనర్ కి ఎండార్స్ చేశారు.


3. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలో నివాసముంటున్న పావురాల రామతులసమ్మ తాను రజక కులస్తురాలని అని తాను తమ కులవృత్తి ఇస్త్రీ పనిచేసుకుంటూ తన ముగ్గురు కూతుర్లను పోషించుకుంటున్నానని, కావున ఇస్త్రీ పనిచేసుకునుట కోసం పాల్వంచ మున్సిపాలిటీ మార్కెట్ కాంప్లెక్స్ లో ఒక గదిని కేటాయించాలని కోరుతూ చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం పాల్వంచ మునిసిపల్ కమిషనర్కు ఎండార్స్ చేశారు.

4. పాల్వంచ మండలం గాంధీనగర్ లో నివాసం ఉంటున్న నడిగిరి మణికంఠ తాను హీమో పీలియా అనే వ్యాధితో బాధపడుతున్నానని, ఇటీవల రోడ్డు ప్రమాదంలో తన కాలి తొడ భాగం విరిగి ఇటువంటి పని చేసుకోలేకపోతున్నానని కావున తనకు వికలాంగుల పింఛన్ దరఖాస్తు చేసుకున్నందుకు సదరం సర్టిఫికెట్ మంజూరు చేయవలసిందిగా చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం జిల్లా వైద్యశాఖ అధికారికి ఎండార్స్ చేయడం జరిగింది.

5. భద్రాచలం భగవాన్ దాస్ కాలనీలో నివాసం ఉంటున్న సోళ్ళ రత్నమ్మ తమకు అశ్వాపురం మండలం చింతిరియాల గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్ 80/3,80/4 లలో ఎకరం మూడు గుంటల భూమి ఉన్నదని, ఇట్టి భూమి తన పెద్ద అక్క యాదెల్లి మరియమ్మ ఉన్నది. ఆమె చనిపోయినందున తన అక్క పేరుమీద ఉన్న పట్టా భూమిని వారి పేరు మీద మరియు వారసుల పేరు మీద పట్టా మార్పిడి చేయటం కోసం చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఈ సెక్షన్ సూపరిడెంట్ కు ఎండార్స్ చేశారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బ్లడ్ ఇన్ఫెక్షన్‌తో బాలింత మృతి

- బాలింత మృతితో గ్రామంలో విషాదఛాయలు
- మృతురాలికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు
- ఫోన్‌లో కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీ నామ



చంద్రుగొండ ప్రభాతవార్త :



మృతురాలి ఫైల్ ఫోటో

సంతోషంగా ఉన్న కుటుంబంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి. తన భార్య గర్భవతితో ఉండటంతో సంబుర పడ్డా భర్త మరో కొన్ని గంటల్లో తన భార్య బిడ్డకు జన్మనిస్తుంది అన్న సంతోషం ఆయనకు ఎంతోసేపు నిలవలేదు. పండంటి మగ బిడ్డను జన్మనిచ్చి ఆమె మృత్యువాత పడటంతో వారి కుటుంబంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి.. వివరాల్లోకి వెళితే.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం గుర్రాయిగూడెం గ్రామానికి చెందిన గోదా చక్రధర్ కు 2022లో మద్దుకూరు గ్రామానికి చెందిన పోట్రూ ఊహా (23) తో వివాహమైంది. వీరి దాంపత్య జీవితం సంతోషంగా సాగుతున్న సమయంలో భార్య గర్భవతి కావడంతో, ఇటు భర్త కుటుంబ సభ్యులు, అటు భార్య కుటుంబ సభ్యులు, ఎంతో సంతోషపడ్డారు. కానీ వీరి సంతోషానికి విధి ఆడిన ఆట లో నా కుటుంబ ఓడిపోయింది .. గర్భవతిగా ఉన్న ఊహ ఎనిమిదో నెల రావడంతో చికిత్స నిమిత్తం కొత్తగూడెం లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళింది. అక్కడ వైద్యులు ఆమెకు అన్ని పరీక్షలు నిర్వహించగా బ్లడ్ లో ఇన్ఫెక్షన్ వచ్చింది. కామెర్లు అధికమయ్యాయని. వెంటనే ఖమ్మం తరలించాలని వైద్యులు సూచించడంతో, హుటాహుటిన శనివారం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లారు.. అక్కడ చికిత్స పొందుతున్న సమయంలో ఆమె పరిస్థితి విషమించింది ఈ సమయంలోనే కుటుంబ సభ్యుల సూచనల మేరకు వైద్యులు ఆమెకి పురుడు పోసారు. దీంతో అందరూ ఆమెకు ప్రాణాపాయం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు. ఈలోపే ఆమె పరిస్థితి మరింత క్షీణించి ఆదివారం రాత్రి 7 గంటల సమయంలో ఊహా (23) తుది శ్వాస విడిచింది. అప్పటివరకు ఆమె తిరిగి వస్తుందని కలలు కన్న కుటుంబ సభ్యులకు ఒక్కసారిగా ఆమె మరణ వార్త తీరని దుఃఖాన్ని మిగిల్చింది. బాలింత మృతి చెందిన విషయం రెండు గ్రామాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ఊహా మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ఊహ భౌతిక్కాయని సందర్శించి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అలాగే మాజీ పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు ఊహ కుటుంబ సభ్యులు మేడా మోహన్ రావు కు ఫోన్ చేసి జరిగిన విషయాన్ని తెలుసుకొని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

# భారతీయుల పవిత్ర గ్రంథం భారత రాజ్యాంగం

- ఎమ్మెల్సీ డా. అద్దంకి దయాకర్



భద్రాచలం, ప్రభాతవార్త :

భారతీయుల పవిత్ర గ్రంథం భారత రాజ్యాంగం .. రాజ్యాంగం అంబేద్కర్ త్యాగఫలితం.. దానిని రక్షించుకునే బాధ్యత మనందరిది అని ఎమ్మెల్సీ డా.అద్దంకి దయాకర్ అన్నారు. ఆదివారం భద్రాచలంలో జరిగిన రాజ్యాంగ పరిరక్షణ సదస్సు లో ఆయన పాల్గొని ప్రసంగించారు. భద్రాచలంలో రాముడి మాన్యాలున్న గ్రామంతో పాటు మిగతా నాలుగు గ్రామాలను తెలంగాణ లో కలిపే ప్రయత్నం లో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కలుస్తానని హామీ ఇచ్చారు. శ్రీ సీతాసమేత రాముడు అందరివాడని,శ్రీరాముడిని దళితులకు దూరంచేసే కుట్ర చేస్తున్నారని ఆరోపించారు.ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు,పెద్దల సభలలో రిజర్వేషన్‌ల అమలుకై తదితర డిమాండ్ల సాధనకు త్వరలో ఛలో ఢిల్లీ కార్యక్రమం తలపెట్టనున్నట్లు, ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపు నిచ్చారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ..... రాజ్యాంగం పై జరిగే మనువాద దాడులను ఎదుర్కొనే సైన్యంగా తయారు కావాలని,దేశం అవతలి ఉగ్రవాదుల కంటే దేశం లోపలున్న కుల మతోన్మాదులే ప్రమాదకరమని ఉద్ఘాటించారు.



మావోయిస్టులతో శాంతి చర్చలకు కేంద్రంతో చర్చించాలని, తెలంగాణ ప్రభుత్వం చొరవచూపేలా దయాకర్ కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. భద్రాద్రి జిల్లా అధ్యక్షులు తోటమళ్ళ రమణామూర్తి అధ్యక్షతన సభలో అద్దంకి నాగమణి దయాకర్,జిల్లా ఇన్చార్జ్ యశోధ భాస్కర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమళ్ళ సుందర్ రావు,ఏడెల్లి గణపతి, పల్లంటి రమేష్,మద్దేటి జయ,కట్టా అమ్మాజీ, శెట్టి జయమ్మ, నిట్టా అబ్బులు, తోటమళ్ళ గోపాలరావు, రుంజా సుమన్, తోటమళ్ళ విజయరావు, కొంగూరు సత్యనారాయణ, తోటమల్ల కృష్ణారావు, చీదరగడ్డ రవి, జెట్టి మోహన్, దారా చిరంజీవి, సాల్మన్ రాజు, గుర్రం బిక్షపతి, సుందర్ పాల్, కేడం రాము,మెల్లం పురుషోత్తం, బల్లెం అనిల్, బయ్యన్న ఈశ్వరయ్య, కాటం ఈశ్వరరావు, శనగ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

ఇల్లెందు అర్బన్, మే 26, ప్రభాతవార్త:



సోమవారం సాయంత్రం ఐదు గంటలకు ఇల్లందు పట్టణ పోలీసు ఆధ్వర్యంలో మహబూబాద్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా మహబూబాబాద్ నుండి ఇల్లందువైపు వస్తున్న ఎర్టిగా వెహికల్ నెంబర్ టిఎస్ 28 ఎం 7477 వాహనమును ఆపి తనిఖీ చేయగా వాహనంలో అక్రమ మద్యం బాటిల్స్ గుర్తించినట్లు ఇల్లెందు సీఐ బత్తుల సత్యనారాయణ తెలిపారు. వాటిని తనిఖీ చేయగా ఇంపీరియల్ బ్లూ ఆరు బాక్సులు, ఎంసీ విస్కీ 4 బాక్సులు, రాయల్ స్టాగ్ క్వాటర్ బాక్స్ ఒకటి, మెన్షన్ హౌస్ బ్రాందీ బాక్సులు ఏడు, ఆఫీసర్ ఛాయిస్ బాక్సులు 5, నాకౌట్ బీర్ బాక్సులు ఐదు, కింగ్ ఫిషర్ బీర్ బాక్సులు ఐదు, కింగ్ ఫిషర్ స్ట్రాంగ్ బీర్ బాక్సులు 16, 5000 బీర్ బాక్స్ లు 5, డీకే క్వార్టర్ 192 బాటిల్స్ , విడిగా ఉన్న మ్యాన్షన్ హౌస్ 20 క్వాటర్ బాటిల్స్ , రాయల్ స్టాగ్ క్వార్టర్ బాటిల్స్ 10 , ఇంపీరియల్ బ్లూ క్వార్టర్ బాటిల్స్ 20 .బాక్సులను స్వాధీన పరచుకొని పోలీస్ స్టేషన్కు తీసుకొని వచ్చి బోడ బాలాజీ సన్నాఫ్ సామ్య (34 ) లంబాడీ. వ్యాపారం పీకే వన్ సెంటర్ మణుగూరు కి చెందిన వ్యక్తిపై కేసు నమోదు చేయనైనది. వీటి విలువ సుమారు రూ.3,07,200గా ఉంది.

# గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

తల్లాడ, మే 26, ప్రభాతవార్త



మూడు రోజుల క్రితం గాయపడ్డ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే.. అన్నారుగూడెంకు చెందిన నూద కృష్ణయ్య (52) పనులు ముగించుకుని శనివారం రాత్రి ఇంటికి వెళుతుండగా లక్ష్మీనగర్కు సమీపంలో గేదెను ఢీకొని తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించగా చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతిచెందాడు. కృష్ణయ్య అన్నారుగూడెంలో ఎంతో సౌమ్యుడిగా ఉండే వాడని పలువురు కంట తడి పెట్టారు. కృష్ణయ్యకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కృష్ణయ్య మృతదేహాన్ని మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి జవ్వాజి చిన్న నరసింహారావు, నాయకులు జవ్వాజి సుబ్బారావు, జవ్వాజి పెద్ద నగేష్, జవ్వాజి చిన్న నగేష్, అనుమోలు సర్వేశ్వరరావు, పలువురు నివాళులర్పించారు.

# నేరాలు-దారుణాలు

## రోడ్డు దాటుతున్న వృద్ధురాలిని ఢీకొట్టిన టాటా

- ఏసి మృతి చెందిన వృద్ధురాలు



వైరా,మే26,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ పరిధిలో ఓ వృద్ధురాలు రోడ్డు దాటుతుండగా టాటా ఏసి వాహనం బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వృద్ధురాలు మృతి చెందింది. వైరా ఎస్సై రామారావు తెలిపిన వివరాలు ప్రకారం వైరా మున్సిపాలిటీ పరిధిలో ద్వారకానగర్‌కు చెందిన లక్ష్మీ(54) కూరగాయలు తీసుకొని డివైడర్ దాటుతుండగా ఖమ్మం నుంచి తల్లాడ వైపు వస్తున్న టాటా ఏసి వాహనం అతివేగంగా నిర్లక్ష్యంగా వచ్చిన వాహనం బలంగా ఢీకొనడంతో వృద్ధురాలికి గాయాలు కావడంతో హాస్పిటల్‌కి తరలించగా అప్పటికే మృతి చెందినట్టుగా వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రామారావు తెలిపారు.

## డివైడర్‌ను ఢీకొన్న కారు, ఇద్దరికి గాయాలు

వైరా,మే26,ప్రభాతవార్త:



వైరా మున్సిపాలిటీ పరిధిలో పాత బస్టాండ్ వద్ద కారు అదుపుతప్పి డివైడర్‌ని ఢీకొట్టిన ఘటనలో ఇద్దరు ప్రయాణికులు గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన మన్యం సత్యనారాయణ, దేవప్రసాద్ ఇద్దరు కారులో హైదరాబాద్ వెళుతుండగా అదుపుతప్పి డివైడర్‌ని ఢీకొట్టి పల్టీలు కొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు గాయపడ్డారు. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన ఇద్దరిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వెంటనే ఈ ప్రమాదంపై పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటనా స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.

## బైకును ఢీకొట్టిన లారి...

- వ్యక్తి దుర్మరణం..



చింతకాని ప్రభాతవార్త మే 26 :

ఖమ్మం నుండి బోనకల్ వెళ్లే ప్రధాన రహదారిలో పందిళ్లపల్లి స్మశాన వాటిక సమీపంలో అతి వేగంగా వచ్చిన లారీ బైకును ఢీ కొట్టటం తో బైక్ పై వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందిన ఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది స్థానికులు ,పోలీసులు తెలిపిన వివరాలు మేరకు ఖమ్మం పట్టణం, వికలాంగుల కాలనీ, రమణ గుట్ట, ప్రాంతానికి చెందిన షేక్ అఫ్జల్ పాషా తండ్రి గోరేమియా,సెంట్రింగ్ మేస్త్రి వృత్తి చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ



ఉండేవాడని, రోజువారి పని లో భాగంగా సోమవారం కూడా బోనకల్ నుండి సెంట్రింగ్ పని అయిపోగానే తిరిగి ఇంటికి వెళుతున్న సమయంలో పందిళ్లపల్లి గ్రామ సమీపంలో ఉన్న స్మశాన వాటిక వద్ద కు సమీపిస్తున్న తరుణంలో అతివేగంతో వచ్చిన లారీ బైక్ ని ఢీ కొట్టిందని వారు తెలిపారు. దీంతో బైక్ పై వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందాడని తెలిపారు. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశామని తెలిపారు.

# రెమ్యునరేషన్ ఇప్పించండి -టిపిటిఎఫ్

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



డీఎస్సీ 2008 అభ్యర్థులను కాంట్రాక్టు పద్ధతిన తాత్కాలికంగా రూ.31,040లు కన్సాలిడేటెడ్ రెమ్యూనరేషన్ తో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులుగా నియమింపబడిన వారికి ఈ సంవత్సరం ఫిబ్రవరి 15 నుండి ఏప్రిల్ 23 వరకు రెమ్యూనరేషన్ సంబంధిత ఉన్నతాధికారుల నుండి ఇప్పించాలని, అంతవరకు వారి కుటుంబ ఆర్థిక వెసులుబాటు కొరకు ఐటీడీఏ నుండి కొంత మొత్తంలో అడ్వాన్స్ గా ఇవ్వాలని, రాబోవు 2025 26 విద్యా సంవత్సరానికి వీరిని రీ ఎంగేజ్ ఆదేశాలను ఇప్పించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) నాయకులు, బాధిత ఉపాధ్యాయులతో కలిసి ఐటిడిఏ భద్రాచలం ప్రాజెక్టు అధికారి బీ.రాహుల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుటారి రాజు మాట్లాడుతూ..... ప్రభుత్వ శ్రమ దోపిడీ విధానాలలో మరొక రూపంలో కాంట్రాక్టు పద్ధతిన ఉపాధ్యాయుల నియామకాలు చోటు చేసుకోవడం దురదృష్టకరమని, ఆనాటి నోటిఫికేషన్ ప్రకారం జనవరి 2009 లో నియమింపబడవలసిన వీరిని ఫిబ్రవరి 2025లో స్కేల్ పోస్టులో నియమించకుండా ప్రతినెల రూ.31040లు కన్సాలిడేటెడ్ రెమ్యూనరేషన్ గా చెల్లించే విధంగా నియమింపబడటం, వేసవి సెలవులలో వీరిని టెర్మినేట్ చేయడం దుర్మార్గమని అన్నారు. పూర్వ రాష్ట్ర కార్యదర్శి, ఉపాధ్యాయ దర్శిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి మాట్లాడుతూ.... గత విద్యా సంవత్సరం చివరి రోజున టర్మినేట్ చేయబడిన ఈ కాంట్రాక్టు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను బడిబాట కార్యక్రమం ఉన్నందున జూన్ మొదటి తేదీ నుండే రీ ఎంగేజ్ చేసుకోవలసిన అవసరం ఉన్నదని, విద్యార్థుల ఎన్రోల్మెంట్ తదితర బడిబాట కార్యక్రమాలలో కూడా వీరి సర్వీసును, భాగస్వామ్యమును కూడా ఉపయోగించుకుంటే బాగుంటుందని సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో బాధిత ఉపాధ్యాయ ప్రతినిధులు ఎల్.రవి, వి.ముత్యాలరావు, బి.బాబులాల్, బి.కృష్ణకుమారి, బి.చిన్న, ఆర్.రాధాకుమారి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆపత్కాలంలో అండ ముఖ్యమంత్రి సహాయ నిధి

**-భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



అనారోగ్య, పలు ప్రమాదాలకు గురైన బాధితు లకు ఆపత్కాలంలో అండ ముఖ్యమంత్రి సహాయ నిధి అని భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు అన్నారు. ఇటీవల పలువురు బాధితులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయ నిధి కొరకు ధరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను సోమవారం ఎమ్మెల్యే డా.తెల్లం అందజేశారు. భద్రాచలంకు చెందిన పిల్ల నయమ్‌కు రూ.36వేలు, పెరల సుశీలకు రూ.16వేలు, వెంకటాపురం మండలానికి చెందిన జజ్జవి సూర్యారావుకు రూ.17వేలు విలువ గల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ, మండల నాయకులు,కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్ కౌన్సిలింగ్ విజయవంతం

**-భద్రాచలం ఈఎంఆర్ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ వందనాబీ దాస్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాలలలో 202526 విద్యా సంవత్సరానికి గాను మొదటి సంవత్సరం జూనియర్ ఇంటర్ 302 సీట్ల భర్తీ కొరకు స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని భద్రాచలం ఈ ఎం ఆర్ ఎస్ కళాశాల ప్రిన్సిపాల్ వందనాబీ దాస్ అన్నారు. సోమవారం భద్రాచలం ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ కళాశాలలో భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి.రాహుల్ ఆదేశాను సారం ఈ ఎం ఆర్ ఎస్ కళాశాలల కన్వీనర్ నాగేశ్వరరావు, ఆర్.సి.ఓ అరుణ కుమారి ఆధ్వర్యంలో వివిధ కోర్సులకు విద్యార్థిని,విద్యార్థులు 302 సీట్లకు గాను 577 మంది విద్యార్థినీ, విద్యార్థులు తమ తల్లిదండ్రులతో స్పాట్ కౌన్సిలింగ్ కు హాజరు అవ్వగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఖాళీగా ఉన్న 302 సీట్లను మెరిట్ ప్రకారము విద్యార్థినీ విద్యార్థులను పిలిచి వారు ఎంపిక చేసుకున్న ఈ ఎం ఆర్ ఎస్ కళాశాలలో ఎంచుకున్న గ్రూపుల ప్రకారము పారదర్శకంగా కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేయడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ ములకలపల్లి, సంజయ్ మల్కర్ గండుగులపల్లి, ప్రశాంత్ జిత్ పాల్వంచ, నితిన్ సింగ్ గుండాల, విజయేంద్ర సింగ్ దుమ్ముగూడెం ఈఎంఆర్ ఎస్ కళాశాలల ప్రిన్సిపాల్ లు, వివిధ కళాశాలల లెక్చరర్స్, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.



## క్రీడలు దేహదారుఢ్యం, మానసిక ప్రశాంతతకు దోహదం

**-కల్లూరి రామకృష్ణ (బన్నీ) మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ము గూడెం మండలం సింగవరం గ్రామపంచాయతీ పరిధిలోని స్థానిక క్రీడా ప్రాంగణంలో గత రెండు రోజులుగా కల్లూరి రామ కృష్ణ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్‌ను సింగవరం యూత్, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. టోర్నమెంట్‌లో పంచాయతీ పరిధిలో గల నాలుగు టీములు పాల్గొనగా మొదటి విజేతగా ఎస్ఆర్‌హెచ్ లెవెన్, రెండవ విజేతగా పుష్ప లెవెన్ జట్లు గెలుపొందాయి. మొదటి బహుమతిగా రామకృష్ణ మెమోరియల్ మెమోంటో,రూ.3లను, రెండవ బహుమతిగా మెమొంటో రూ.2వేలను అందజేశారు. మూడో స్థానంలో నిలిచినటువంటి టీంకి వెయ్యి రూపాయలను బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా ప్రధాన కార్యదర్శి నూప.సీతయ్య పాల్గొని బహుమతులు ప్రధానం చేసిన తర్వాత మాట్లాడుతూ ... క్రీడలు అనేవి మానసిక ప్రశాంతతకు మూల కారణమని శరీరక ఆరోగ్యానికి దోహదపడతాయని, యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా మంచి స్ఫూర్తితో ఆదర్శవంతులుగా సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలని, క్రీడలతోపాటుగా భవిష్యత్తును మంచి మార్గం వైపు నడిపించే చదువుపై కూడా ప్రతిభావంతులుగా నిలబడాలని సందేశం ఇచ్చారు. టోర్నమెంట్‌ను విజయవంతం చేసినందుకు గాను కుటుంబ సభ్యులు, గ్రామ యువత వివిధ గ్రామాల నుండి పాల్గొన్నటువంటి క్రీడాకారులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు కల్లూరి వంశీ,కల్లూరి ఉమ కిషోర్, కల్లూరి భద్రయ్య (టీచర్) గ్రామస్తులు సింగవరం గ్రామపంచాయతీ యువత పాల్గొన్నారు.

## ఐటిడిఏ కార్యాలయ సహాయకుడు మరణించగా అతని కుమారుడికి ఉద్యోగం

**భద్రాచలం, ప్రభాతవార్త:**



భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో 30 సంవత్సరాలుగా కార్యాలయం సహాయకుడిగా పనిచేసి 2023లో అనారోగ్యంతో మరణించిన ఉయికె లక్ష్మయ్య కుమారుడికు కారుణ్య నియామకం కింద కార్యాలయం సహాయకుడు పోస్టులో ఉద్యోగ నియామక పత్రం అందించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.సోమవారం తన చాంబర్లో ఉయికే లక్ష్మయ్య భార్య లక్ష్మి సమక్షంలో తన కుమారుడు గణేష్‌కు గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి శరత్ అనుమతి ప్రకారం కార్యాలయం సహాయకుడుగా ఐటీడీఏ కార్యాలయంలో పనిచేయడానికి కారుణ్య నియామకం కింద ఉద్యోగ నియామక పత్రం అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు, ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.




## జిల్లా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీల బ్రోచర్ ఆవిష్కరణ

**-ఆవిష్కరించిన ఐటిడిఏ పీవో బీ.రాహుల్, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**





భద్రాద్రికొత్తగూడెం జిల్లా బ్యాట్మెంటన్ ఛాపింయన్ షిప్ 2025కు సంబంధించిన బ్రోచర్‌లను సోమవారం ఐటిడిఏ పీవో బీ.రాహుల్, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, జిల్లా క్రీడాధికారి పరందమయ్యలు తమ కార్యాలయాల్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరి కే.సావిత్రి మాట్లాడుతూ .. జూన్ 7,8 తేదీలలో కొత్తగూడెంలోని వెప్పలగడ్డలో గల వివిన్ ఇండర్ స్టేడియంలో ఈ క్రీడా పోటీలు జరుగుతాయని, ఒకరికి ఎంట్రీ ఫీజు రూ.800లు అని, ఇద్దరు లేదా మిక్స్‌డ్ డబుల్స్‌కు రూ.1000లుగా నిర్ధారించడం జరిగిందని అన్నారు. సాధారణ విద్యార్థులు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.బీటీఆర్ఆన్‌లైన్.ఇన్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చునని, ప్రభుత్వ విద్యార్థులు స్టడీ సర్టిఫికేట్‌తో పాటు వారి ఎంట్రీలను 9059722803 నెంబర్‌కు వాట్సాప్ చేయాలన్నారు. ప్రభుత్వ విద్యార్థుల ఎంట్రీలు కేవలం ఆఫ్‌లైన్‌లో మాత్రమే స్వీకరించబడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ పి. హరి ప్రసన్న కుమార్, సభ్యులు చంద్రకళ, నాగరాజు, హసన్, పి.ఉదయ్, అఖిల్ పాల్గొన్నారు.

## గేటు మీటింగ్ కార్యక్రమంలో కార్మికులు

**బూర్గంపహాడ్/సారపాక, మే 27, ప్రభాతవార్త:**

బూర్గం పహాడ్ మండల పరిధిలోని సారపాక లోని ఐటీసీ కర్మాగారంలో సోమవారం అన్ని షిఫ్ట్ లల్లో ఐఎన్టీయూసీ మిత్రపక్షాల ఆధ్వర్యంలో ఐటీసీ పిఎస్పీడీపీ కర్మాగారంలో పెండింగ్ సమస్యలపై యాజమాన్యాన్ని, రికగ్నైసేడ్ యూనియన్ని ప్రశ్నిస్తూ గేటు మీటింగ్ నిర్వహించారు కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోనె రామారావు యారం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగాల భర్తీ వెంటనే పూర్తి చేయాలని, పెండింగ్ లో ఉన్న ప్రమోషన్ ప్రక్రియ పూర్తి చేయాలని, 13 వ వేతన ఒప్పందంలోని పెండింగ్ సమస్యలు వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ. గుర్తింపు యూనియన్ ఆగడాలు రోజుకు రోజు శృతిమించిపోతున్నాయన్నారు 13వ వేతన ఒప్పందం ఇన్ టైం అగ్రిమెంట్ అని చెప్పి ప్రస్తుత గుర్తింపు కార్మిక సంఘం వేతన ఒప్పంద కాలం 4 సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ ఒప్పందంలో రాసుకున్న సమస్యలు ఇప్పటికీ పరిష్కరించకపోవటానికి యాజమాన్యం గుర్తింపు సంఘం మధ్య చీకటి ఒప్పందాలే కారణమన్నారు. అనంతరం నిరసనగా ఐటిసి అడ్మిన్ బ్లాక్ ముందు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని గుర్తింపు సంఘానికి, యాజమాన్యానికి వ్యతిరేకంగా భారీ నినామాలతో నిరసన తెలియజేశారు అదేవిధంగా రాసుకున్నటువంటి ఎన్నో సమస్యలు పెండింగ్లో ఉన్నాయని అవన్నీ త్వరితగతంగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల నివాసానికి నూతన క్వార్టర్స్ నిర్మాణం. ప్రస్తుతం ఖాళీగా ఉన్న పాత కోటర్స్ కార్మికులకు ఇప్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ సమస్యలు త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యూ సి మిత్రపక్షాల నాయకులు. కార్యవర్గ సభ్యులు,కార్మికులు పాల్గొన్నారు.



## ముగిసిన వేసవి క్రికెట్ శిక్షణా శిబిరాలు



**కొత్తగూడెం టౌన్, మే 26 – ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన మరియు క్రీడల కార్యాలయం (డీవైఎస్‌వో) ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ సంయుక్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉచిత వేసవి క్రికెట్ శిక్షణ శిబిరాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ శిక్షణ శిబిరంలో ఇప్పటి వరకు 285 మంది విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకొని శిక్షణను కొనసాగిస్తున్నారు. కాగా ప్రతిరోజు జాయిన్ అయ్యే కొత్త అభ్యర్థులతో ఈ సంఖ్య పెరుగుతూనే ఉంది. ప్రతిరోజు ఉదయంసాయంత్రం శిక్షణను ఇవ్వడం జరుగుతుంది. ఇందులో భాగంగా మొదటి బ్యాచ్ ఉదయం 05:30 గంటలను 07:30 వరకు, 2వ బ్యాచ్ ఉదయం 07:00 నుండి 09:00 గంటల వరకు, మరియు సాయంత్రం 3వ బ్యాచ్ 05:30 నుండి 07:30 వరకు, 4వ బ్యాచ్ 07:00 గంటల నుండి 09:00 గంటల వరకు శిక్షణ కొనసాగుతోంది. ఈ వేసవి శిక్షణా శిబిరం పూర్తిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాల మేరకు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పరంధామ రెడ్డి పర్యవేక్షణలో భద్రాద్రి కొత్తగూడెం డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బుడగం మహేష్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ రావునేతృత్వంలో కోచ్ పంతంగి సాయి నిరంజన్ చే శిక్షణ నిర్వహించడం జరుగుతుంది. ఈ శిక్షణలో ఉదయం మరియు సాయంత్రం క్రికెట్ శిక్షణ పొందే అభ్యర్థులకు అందరికీ కూడా క్రికెట్ డ్రిల్స్, నెట్ ప్రాక్టీస్, ఫీల్డింగ్, బ్యాటింగ్, బౌలింగ్ నైపుణ్యతలపై శిక్షణ ఇవ్వడం మరియు వారం చివరలో ప్రాక్టీస్ మ్యాచ్ లు నిర్వహించడం, క్రీడాకారులు సైతం తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం జరుగుతుంది. ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనేందుకు వచ్చే విద్యార్థుల తల్లిదండ్రులు స్వయంగా శిక్షణను వీక్షించి హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రికెట్ శిక్షణా శిబిరంలో శిక్షకులుగా పి. సాయి నిరంజన్, సహాయక శిక్షకులుగా బి. ప్రసాద్, ఏ. శ్రీనివాస్ మరియు నరేందర్ వ్యవహరించడం జరుగుతోంది.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## పెనగడప పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో



**చుంచుపల్లి, మే 26 – ప్రభాతవార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పెనగడపను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన క్షయ, మలేరియా, జాతీయ వ్యాధి నిరోధక టీకాలు, అసాంక్రమిక వ్యాధులు మొదలగు వాటిలో లక్ష్యాలను చేరుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ఈ నెల 21 నుండి 28వ తేదీ వరకు జరుగుతున్న ప్రత్యేక వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం విజయవంతం చేయాలని ఆదేశించారు. రానున్న సీజన్ వ్యాధుల నివారణకు ముందస్తుగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్న గ్రామాలలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. అదేవిధంగా జల సంచయ్ జన భాగిదరి కార్యక్రమం లో భాగంగా వర్షపు నీటి సంరక్షణ కొరకు నిర్మించిన ఇంకుడు గుంత తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నేహా అంజ్బీన్, నర్సింగ్ ఆఫీసర్ సమ్మక్క , ఫార్మసీ ఆఫీసర్ సుభద్రాదేవి, ల్యాబ్ టెక్నీషియన్ ప్రణీత్ పీహెచ్‌సీకి వచ్చిన రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

## ఐ.ఎల్.పీ.ఏ సభ్యత్వాన్ని స్వీకరించిన జిల్లా న్యాయవాది యెర్రా కామేష్

**కొత్తగూడెం లీగల్, మే 26 – ప్రభాతవార్త:**



ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.పీ.ఏ) సభ్యత్వాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్,న్యాయవాది యెర్రా కామేష్ మరియు న్యాయవాది పగిడిపల్లి శ్రీకాంత్ లు సోమవారం జిల్లా బార్ అసోసియేషన్ లైబ్రరీ హాల్ నందు ఐ.ఎల్.పీ.ఏ జిల్లా కన్వీనర్ జే.గోపికృష్ణ చేతుల మీదుగా సభ్యత్వాన్ని స్వీకరించారు.ఈసందర్భంగా యెర్రా కామేష్ మాట్లాడుతూ ఐ.ఎల్.పీ.ఏ వంటి రాజ్యాంగపరమైన విలువలకు ప్రాధాన్యతనిచ్చే సంస్థలో సభ్యత్వం పొందడం గర్వకారణమని,మహాత్మా జ్యోతిరావ్ పూలే,డా.బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలు మన సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని,వారు ప్రతిపాదించిన సమానత్వం,స్త్రీ,పురుష సమానహక్కులు,నిరుపేదలకు న్యాయానుకూల అవకాశాలు ఇవన్నీ నేడు మరింత అవసరమైన అంశాలని.ఈసిద్ధాంతాల ఆధారంగా న్యాయ సేవలను ప్రజల దాకా తీసుకెళ్లేందుకు,అన్ని వర్గాలకూ సమాన అవకాశాలు కల్పించే దిశగా పని చేయడానికి ఐ.ఎల్.పీ.ఏ వేదికగా కృషి చేస్తామని తెలియజేశారు.జిల్లా కన్వీనర్ జే.గోపికృష్ణ వారిని అభినందిస్తూ,ఐ.ఎల్.పీ.ఏ సంస్థలో నూతనంగా చేరిన న్యాయవాదులు సమాజసేవ పట్ల ఉన్న నిబద్ధత అభినందనీయమన్నారు.పూలే–అంబేద్కర్ మార్గదర్శకత్వంలో సమానత్వం కోసం నిరంతరంగా పోరాడే ఈసంస్థలో వారి భాగస్వామ్యం ఎంతో శక్తినిచ్చే అంశమన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మారపాక రమేష్ కుమార్,సభ్యత్వ ఇంచార్జ్ సాధిక్ పాషా, న్యాయవాదులు అంబటి రమేష్, మహిళా న్యాయవాది సరిత, వడ్లకొండ హరిప్రసాద్, కనకం చిన్ని కృష్ణ, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ పైలట్ల దినోత్సవ వేడుకలు



**కొత్తగూడెం టౌన్, మే 26 – ప్రభాతవార్త:**

అంతర్జాతీయ పైలట్ల దినోత్సవ వేడుకలను సోమవారం కొత్తగూడెం ఎంసీహెచ్ రామవరం నందు గల 108 కార్యాలయంలో జిల్లా మేనేజర్ ఆలేటి ప్రణయ్ కుమార్, మహబూబాబాద్ జిల్లా మేనేజర్ బత్తిని మహేష్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పైలెట్లు అందరూ కూడా 24 గంటలు అందుబాటులో ఉంటూ క్షతగాత్రులను గోల్డెన్ అవర్లో హాస్పటల్ కు తీసుకువెళ్లడంలో ప్రధాన భూమికను పోషించాలని, విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలను చేశారు. అనంతరం రెండు దశాబ్దాలుగా విధులు నిర్వహిస్తున్న పలువురు పైలట్లను ఆయన ఘనంగా సన్మానించి వారిచే కేకును కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో రవి కుమార్, అనిల్ కుమార్, హరి శంకర్, తరుణ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## భాధితుల సమస్యల పట్ల విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారించాలి: ఎస్పీ

**కొత్తగూడెం క్రైం, మే 26 – ప్రభాతవార్త:**



"గ్రీవెన్స్ డే" లో జిల్లా ఎస్పీ గారికి తమ సమస్యలను భాదితులుతెలుపుకున్నారు., భాధితుల సమస్యల పట్ల విచారణ చేపట్టి త్వరితగతిన పరిష్కారించాలని అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశించారు. గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎస్పీ కార్యాలయానికి వివిధ రకాల సమస్యలతో వచ్చిన భాదితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.భాధితుల సమస్యల సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేకూర్చాలని ఆదేశించారు.జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసుల విచారణలో జాప్యం జరగకుండా వీలైనంత త్వరగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేకూర్చాలని అధికారులకు ఆదేశించారు.

## గిరిజన హక్కుల సాధనకై రాష్ట్ర స్థాయి ఉద్యమ కార్యాచరణ సభకు తరలిరండి

**కొత్తగూడెం టౌన్, మే 26 – ప్రభాతవార్త:**



గిరిజన హక్కుల సాధనకై రాష్ట్ర స్థాయి ఉద్యమ కార్యాచరణ సభకు తరలి రావాలని ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ రాజేష్ నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం గోండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణను ఆహ్వానించారు. జూన్ 8వ తేదీన ఆదివారం ఉదయం 11 గంటలకు ఐఎంఏ హాల్, పెవిలియన్ గ్రౌండ్ ఎదురుగా, ఖమ్మంలో జరుగనున్న మీటింగ్ కి అందరూ రావాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ఎస్టీలకు పది శాతం రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 9వ షెడ్యూల్ లో చేర్చాలి. ఎస్టీల రిజర్వేషన్ ను కేంద్ర ప్రభుత్వం 7.5 నుండి 14 శాతానికి పెంచాలి. గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూముల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించి, పోడు భూములకు పట్టాలు, లావణి భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న ట్రైకార్ ఋణాలకు తక్షణమే నిధులు విడుదల చేయాలి. నిరుద్యోగులకు ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ చేయాలి. నిరుద్యోగుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలి. పై డిమాండ్ల సాధనకై గిరిజన ప్రజలు, మేధావులు, విద్యార్థులు, ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ప్రార్థన. ఈ కార్యక్రమంలో నంగారాభేరి రాష్ట్ర ఉపాధ్యక్షులు పంతుల్య నాయక్. గిరిజన ఆదివాసి సంఘాల జేఏసీ చైర్మన్ ప్రకాష్ దొర. లిబిశిళి జిల్లా ప్రధాన కార్యదర్శి కుశాల్ నాయక్. సాయి నాయక్. గని నాయక్.తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై జనక్‌ప్రసాద్‌కు వినతి



**రుద్రంపూర్, మే 26 – ప్రభాతవార్త:**

కొత్తగూడెం ఏరియా లో వున్న కార్మికుల పెండింగ్ సమస్యలు ప్రమోషన్ లు, పినల్ రెంట్ సమస్యలు, మరియు కార్మికుల సంక్షేమం తదితర సమస్యల పరిష్కారం కొరకు ఐ ఎన్ టీ యు సి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ను కలసి కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగినది.దీనిపై జనక్ ప్రసాద్ స్పందిస్తూ కేజీఎం ఏరియా లో వున్న కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కొరకు కార్పొరేట్ లో సంబంధించిన అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో వైస్ ప్రెసిడెంట్ రజాక్ తో పాటు ఐ ఎన్ టీ యు సి నాయకులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాల, కళాశాలలో చదువుకున్న విద్యార్థులకు నేషనల్ ఉద్యోగ అవకాశాలు

## - ప్రిన్సిపల్ బాలరాజు



అన్నపురెడ్డిపల్లి/చంద్రుగొండ ప్రభాతవార్త :

సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో చదువుకున్న విద్యార్థిని విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి వాటిని సద్వినిగం చేసుకోవాలని ప్రిన్సిపల్ బాలరాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో, కళాశాలలో చదువుకున్న 18 సంవత్సరాలు నిండిన మరియు 25 సంవత్సరాలు లోపు విద్యార్థిని విద్యార్థులకు ఉన్నతి ఫౌండేషన్ ద్వారా నైపుణ్యం అభివృద్ధి శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ బాలరాజు తెలియజేస్తూ నేరుగా కళాశాలకు వచ్చి ఈనెల 30వ తారీఖు లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిందిగా తెలియజేయడమైనది ఇందుకుగాను విద్య అర్హత లు పదో తరగతి. ఐటిఐ. పాలిటెక్నిక్. డిగ్రీ. మరియు. డిగ్రీ ఫైనల్ ఇయర్ చదివిన వారు అర్హులు వీరికి 45 రోజులు పాటు శిక్షణ ఇచ్చిన తరువాత మల్టీ నేషనల్ కంపెనీలలో ఉద్యోగ అవకాశం కలిగే అవకాశాలు ఉంటుందన్నారు వివరాల కోసం 9959226851కు సంప్రదించగలరని తెలిపినారు.

# వై.ఎన్.ఎస్.ఏ సర్టిఫికెట్ అందుకున్న సుగుణారావు

## - పలువురి అభినందనలు



కొత్తగూడెం టౌన్, మే 26 – ప్రభాతవార్త:

భద్రాద్రి జిల్లాలో ఆక్యుపంచర్, ఆక్యుప్రెషర్ సైన్స్ డ్రగ్లెస్ థెరపీలో హీలర్ గా అంచలంచలుగా ఎదుగుతున్న హెచ్ఆర్ గోరింట్ల సుగుణారావు వై.ఎన్.ఎస్.ఏ కోర్సు పూర్తి చేసి మరో సర్టిఫికెట్ ని అందుకున్నారు. ఆదివారం సాయంత్రం హైదరాబాదు ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్‌లో జరిగిన ప్రకృతి ఆరోగ్య మహాసభలలో ఈ సర్టిఫికెట్ను అందుకున్నట్లు ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిద్ధార్థ ఆరోగ్య కేంద్రం నిర్వాహకుడు, తూమాట్ల వెంకన్న ఆధ్వర్యంలో, ప్రముఖ ట్రైనర్ డాక్టర్ ఎస్ చెన్న అప్పారావు నేచురల్ హీలింగ్ సెంటర్ ద్వారా యమమోటో న్యూ స్కాల్ ఆక్యూపంచర్ బేసిక్ అండ్ అడ్వాన్స్ కోర్సులు పూర్తిచేసి ఈ సర్టిఫికెట్ను డాక్టర్ అనిల్ కుమార్, డాక్టర్ ఆరూరి



సుధాకర్, పర్యావరణవేత్త పద్మా రెడ్డి, ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ కొండా నాగేశ్వరరావు, ఎం. నరసయ్య, కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, లింగయ్య, అర్జున్ రావుల చేతుల మీదుగా సర్టిఫికెట్ను అందుకున్నాడు. కాగా ఆయన్ను కొత్తగూడెంలోనే ప్రకృతి ఆశ్రమం నిర్వాహకులు ప్రముఖ కవి జయరాజు, సభ్యులు డా.బి. కృష్ణయ్య, పర్యావరణవేత్త మొక్కల వెంకటయ్య, మన్ కీ బాత్ మొక్కల రాజశేఖర్, మహమ్మద్ ముస్తఫా, సింగరేణి ఏజీఎం గోనే శ్రీకాంత్, కె హెచ్ ప్రసాద్, సీనియర్ పాత్రికేయులు తుమ్మలపల్లి ప్రసాద్, ప్రముఖ సింగర్ వెంకట ముత్యం లు అభినందించారు.

# ప్రారంభమైన చివరి విడత శిక్షణ...

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 26 – ప్రభాతవార్త:

జిల్లాలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు చివరి విడత శిక్షణ కార్యక్రమం నేటి నుండి ప్రారంభమైనది. ఈ విడతలో మొత్తం ఆరు కేంద్రాలలో 675 మంది ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శిక్షణ పొందనున్నారు. పాల్వంచలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొమ్ముగూడెం మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కే టి పి ఎస్ లను జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ ఎం.వెంకటేశ్వరా చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ. నాగరాజశేఖర్ తో కలిసి సందర్శించారు. కొమ్ముగూడెంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ప్రస్తుతం తరగతి గది డిజిటల్ తరగతి గదిగా మారబోతున్న తరుణంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాలను అందిపుచ్చుకుని వాటిని తరగతి గదిలో విద్యార్థిని విద్యార్థులకు అందించినప్పుడే ఈ శిక్షణకు సార్థకత చేకూరుతుందని, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఆ దిశగా కృషిచేసి విద్యార్థులకు నాణ్యమైన



విద్యను అందించి ప్రభుత్వ పాఠశాలల్లో నమోదును పెంచాలని పిలుపునిచ్చారు. కేటీపీఎస్ ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుల శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించి శిక్షణ తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. శిక్షణలో ఉపాధ్యాయులకు అందిస్తున్న భోజనాన్ని రుచి చూసి రుచికరమైన భోజనం అందించడం పట్ల కోర్సు డైరెక్టర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ఇన్చార్జిలు ఎస్ కే సైదులు, బి. శ్రీనివాసరావు, డిఆర్పీలు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# టేకులపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ



కొత్తగూడెం క్రైం, మే 26 – ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సోమవారం టేకులపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని




తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాధితుల సమస్యలను అడిగి తెలుసుకుని, సమస్యల పరిష్కారానికి వెంటనే విచారణ చేపట్టి పరిష్కరించే విధంగా కృషి చేయాలని అక్కడ ఉన్న అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.






# వచ్చేనెల 7, 8 తేదీల్లో జిల్లాస్థాయి బ్యాడ్మింటన్ పోటీలు



పాల్వంచ టౌన్, మే 26 – ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యాట్మెంటన్ ఛాంపియన్షిప్ సంబంధించిన సెలక్షన్ 2025 బ్రోచర్‌ను సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాధికారి (డిస్టిక్ స్పోర్ట్స్ ఆఫీసర్) పరంధామయ్య భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యాడ్మింటన్ సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. అనంతరం భద్రాచలంలో ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి. రాహుల్, ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ భద్రాచలం ల చేతుల మీదుగా బ్రోచర్ల ఆవిష్కరింపజేశారు. బ్యాడ్మింటన్ సెలక్షన్స్ పోటీలు జూన్ 7, 8 తేదీలలో కొత్తగూడెం వేపలగడ్డలోని వీవీసీ స్టేడియంలో జరగనున్నట్లు జిల్లా బ్యాడ్మింటన్ క్రీడ అధికారి పరంధామయ్య తెలిపారు. పాల్గొనే వారు తమ పూర్తి వివరాలను 9059722803కి వాట్సాప్ ద్వారా పంపాలి. ప్రభుత్వ విద్యార్థుల ఎంట్రీలు కేవలం ఆఫ్‌లైన్‌లో మాత్రమే స్వీకరించబడతాయని తెలిపారు. ఈ బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ జిల్లా జాయింట్ సెక్రటరీ శ్రీ పి. హరి ప్రసన్న కుమార్, సభ్యులు చంద్రకళ, నాగరాజు, హసన్, పి. ఉదయ్, అఖిల్ పాల్గొన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ కే.సావిత్రి ఈ వివరాలను మీడియాకు విడుదల చేశారు.

# ప్రజాస్వామ్యంలో ఇది దారుణం..

పాల్వంచ టౌన్, మే 26 – ప్రభాతవార్త:



సిరిసిల్లలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంప్ కార్యాలయంలో, కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలంటూ వచ్చి దాడికి తెగబడ్డ ఘటనను మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు తీవ్రంగా ఖండించారు. ఈ దుశ్చర్యను అడ్డుకునేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులపై పోలీసుల లాఠీ ఛార్జ్ దారుణమైన చర్య. ఇది పోలీసులు నియంత్రణ కోల్పోయిన సంకేతం మాత్రమే కాదు... ప్రజాస్వామ్య పరిరక్షణకు ముప్పు తెస్తోంది. పోలీసు అన్నలారా.. మీరు తెలంగాణ మట్టిలో పుట్టినవారు. మీ కుటుంబాల కష్టాలు, బాధలు మీరు మరిచిపోవద్దు. అధికారుల ఆదేశాల పేరిట సత్యం పక్కకు నెట్టి, అన్యాయానికి బానిసలవుతున్నదే బాధాకరం. కేటీఆర్ క్యాంప్ కార్యాలయంలో ఎవరి ఫోటో పెడతామన్నది వ్యక్తిగత, రాజకీయ నిర్ణయం. ప్రజాస్వామ్యంలో ఇది హక్కు. దానిపై అడ్డంగా దాడులు చేయడం, పోలీసులే తిట్లు మాట్లాడడం, నాయకులను బూతులు తిట్టిస్తూ చితకబాదడం సభ్యసమాజం తలదించుకునే పని.

# ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి..

- మే 30న జరిగే ధర్నాను జయప్రదం చేయండి..
- వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి..

**వత్సవాయి**



**చింతకాని ప్రభాతవార్త మే 26 :**

కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వత్సవాయి జానకి రాములు డిమాండ్ చేశారు సోమవారం మండల పరిధిలో కోదుమూరు గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులు సోమవారం పరిశీలించారు ఈ సందర్భంగా వత్సవాయి మాట్లాడుతూ పని చేసే కూలీల దగ్గరకు వెళ్లి పెండింగ్లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించేందుకు ఉపాధి కూలీలకు కావలసిన సౌకర్యాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన అన్నారు ఉపాధి కూలీల పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఈనెల మే 30న కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమం చేపడుతున్నామని, ప్రతి ఒక్కరూ ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉపాధి కూలీలకు కావలసిన డిమాండ్ల భార్యాభర్తలు ఉపాధి కూలీలకు వెళితే గడ్డపార తట్ట కొడవలి గొడ్డలి ఇవ్వాలని కోరారు. పనిచేసే ప్రదేశంలో కూలీలకు టెంటు తాగునీరు మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలి అన్నారు. ఎండాకాలం 4 కిలోమీటర్ల దాటితే లోకల్ ఆటో ఛార్జింగ్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆధార్ కార్డుతో లింకులు ఆన్లైన్ పేమెంట్లు కొలతలు ఆధారంగా వేతనాలు చెల్లింపు విధానం రద్దు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లు వేతనాలు వెంటనే చెల్లించాలి అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ లో ఉద్యోగం పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు సీనియర్ మేట్లకు వేతనాలు ఇవ్వాలన్నారు ఇల్లు లేని నిరుపేదలకు కేంద్ర ప్రభుత్వం నుంచి పది లక్షలు రాష్ట్ర ప్రభుత్వం నుంచి 5 లక్షలు ఇచ్చి ఇల్లు నిర్మాణం చేపట్టాలన్నారు. ఇళ్ల స్థలం లేని నిరుపేదలకు ఇల్లు కట్టించి ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి కూలీలకు ఏడాదికి 12,000 ఇస్తామన్నారు వాటిని కూడా తక్షణమే కూలీల ఎకౌంట్లో జమ చేయాలన్నారు ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ ఉత్పత్తిని పెంచడంలో విత్తనం కీలకం

- వరి విత్తనాలు, జీలుగులు పంపిణీ



**మధిర మే 26 ప్రభాతవార్త :**

వ్యవసాయ ఉత్పత్తిని ఉంచడంలో విత్తనాలు కీలక భూమిక పోషిస్తాయని రైతులు నాణ్యమైన విత్తనాలను ఎంచుకొని వ్యవసాయాన్ని పంటల సాగును కొనసాగించాలని ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు, వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణరెడ్డి రైతులను కోరారు. సోమవారం మధిర పట్టణంలో పిఎసిఎస్ నందు రైతులకు వరి విత్తనాలు,జీలుగుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. .. ఈ సందర్భంగా బండారు నరసింహారావు మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తిని పెంచడంలో విత్తనం ఒక కీలకమైన వనరు అని ఇతర వనరుల పనితీరు మరియు సామర్థ్యం విత్తనాల నాణ్యతపై ఆధారపడి ఉంటుందన్నారు. అధిక దిగుబడి సాధించడంలో నాణ్యమైన విత్తనం ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని, పంట ఉత్పత్తి ,ఉత్పాదకతను పెంచడానికి రైతులకు నాణ్యమైన విత్తనాల సరఫరా చాలా ముఖ్యమైన అంశం అని అన్నారు. రైతులు జీలుగులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీనివలన రసాయన ఎరువుల ఉపయోగం తగ్గుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ బిక్కీకృష్ణ ప్రసాద్ మిరియాల వెంకటరమణ గుప్తా, ఏఎం సి డైరెక్టర్ అద్దంకి రవికుమార్ కర్నాటి రామారావు ,జానీ పాషా, ఫారుక్ రైతులు పాల్గొన్నారు. ఖమ్మంపాడు లో : ఖమ్మంపాడు లో రైతులకు ఏ డి ఏ విజయ్ చంద్ర సొసైటీలో రైతులకు జీలుగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు జీలుగులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సిహెచ్ సుష్మ, పిఏసిఎస్ సీఈవో శ్రీనివాసరెడ్డి, సిహెచ్ లక్ష్మి పాల్గొన్నారు.

# శాస్త్రీయ తే మతోన్మాదానికి విరుగుడు: ఎండీ అబ్బాస్

- ఆచరణలో ప్రతీ ఒక్కరు భౌతిక వాదులే: ఎస్.వీరయ్య
- రాజకీయ శిక్షణా తరగతుల్లో సిపిఎం రాష్ట్ర నాయకులు

**కొత్తగూడెం టౌన్, మే 26 - ప్రభాతవార్త:**

సీపీఐ(ఎం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఈ నెల 25 నుండి 29 వరకు నిర్వహిస్తున్నారు. జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ప్రిన్సిపాల్ గా వ్యవహరిస్తున్న ఈ తరగతుల్లో రెండో రోజు సోమవారం "సాంస్కృతిక రంగంలో సీపీఐ(ఎం) కర్తవ్యాలు" అనే అంశం పై రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండీ అబ్బాస్,"గతి తార్కిక భౌతిక వాదం" అనే అంశం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్.వీరయ్య బోధించారు. శాస్త్రీయ భావన పెంపుదల,ప్రత్యామ్నాయ సంస్కృతి సంప్రదాయాలు ఆచరణతోనే నూతన సమాజం నిర్మితం అవుతుందని అబ్బాస్ అన్నారు.ప్రతి మనిషి పై కుటుంబం, విద్యావిధానం, సాహిత్యం, మత, కుల, సంస్థలు, చట్టసభలు, రాజకీయాలు, మీడియా ప్రభావితం చేస్తాయని, వీటికి ప్రత్యామ్నాయ మార్క్సిజం భావజాలాన్ని పెంపొందించడం తోనే వర్గ దృక్పథం పెంపొందుతుందని అన్నారు. నిత్యజీవితంలో ప్రతీ మనిషి భౌతిక వాదాన్నే ఆచరణ చేస్తాడని,ఆలోచనలతోనే భావజాలాన్ని ప్రేరేపిస్తాడు అని ఎస్.వీరయ్య అన్నారు.పరిశోధనకు నిలిచే దే భౌతిక వాదం అని,ఆదారాలు లేని,రుజువు కాని అంశం భావవాదం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెర పాటి పుల్లయ్య ఎంబి నర్సారెడ్డి కె బ్రహ్మాచారి కారం పుల్లయ్య లిక్కి బాలరాజు అన్నవరపు సత్యనారాయణ రేపాకుల శ్రీనివాస్ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఏ నబి దొడ్డ రవికుమార్ జీలకర్ర పద్మ భూక్య రమేష్ చిలకమ్మ సున్నం గంగ వీర్ల రమేష్ యాస నరేష్ అర్జున్ రాంబాబు గద్దల శ్రీను సాంబశివ మోరంపూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# రేకుల గది ఇంటిని పడవేశారని బాధితుడు ఫిర్యాదు

- వివాదస్పద స్థలాన్ని పరిశీలించిన ఎస్సై

**కారేపల్లి, మే 26 ప్రభాతవార్త:**



తన స్వాధీనంలో ఉన్న ఇంటి స్థలంలో రేకుల గది వేశానని ఆ ఇంటిని ఈనెల 24వ తేదీన పడవేశారని దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితుడు మూతి చంద్రశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కారేపల్లి ఎస్సై వివాదాస్పద స్థలాన్ని సోమవారం పరిశీలించారు. ఈ విషయమై బాధితుడు మూతి చంద్రశేఖర్ మాట్లాడుతూ సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ క్రాస్ రోడ్డు నందు ఇల్లు నెం 5103 తో రేకుల షెడ్డు బాత్రూమ్ తో సహ 3 (మూడు) గుంటలు ఇంటి స్థలము స్థలము ఉందన్నారు. 2014వ సంవత్సరంలో నా స్వాధీనంలోకి వచ్చిందన్నారు. అయితే నేను లేని సమయంలోకొందరు నా ఇంటిని కూల్చి వేశారని ఈ విషయంపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు తెలిపారు వివాదాస్పద స్థలాన్ని పరిశీలించిన ఎస్సై రాజారాం ఇరువురిని పోలీస్ స్టేషన్కు పిలిపించి విచారణ చేపట్టనున్నట్లు తెలిపారు.




# గురుకుల విద్యార్థులకు ప్రత్యేక వృత్తి నైపుణ్య శిక్షణ

**ఎర్రుపాలెం ప్రభాతవార్త:**

ఎర్రుపాలెంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలలో చదువుకొని ఉద్యోగం పొందలేని వారికి వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారని ఎర్రుపాలెం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి చావా జ్యోతి గారు ఒక ప్రకటనలో తెలిపారు 2017 నుండి ఎర్రుపాలెంలోని సాంఘిక సంక్షేమ కళాశాలలో చదువుకొని ఇప్పటివరకు ఎలాంటి ఉద్యోగం రానివారు ఉంటే వారికి ప్రత్యేకంగా వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వడం ద్వారా ఉపాధి పొందేలా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు ఇందుకోసం ప్రభుత్వ చొరవతో ఉన్నతి ఫౌండేషన్ ముందుకొచ్చి విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తుందని ఆమె తెలియజేశారు 19 నుంచి 25 ఏళ్ల మధ్య వయసు కలిగిన గురుకుల పూర్వ విద్యార్థులకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో వృత్తి నైపుణ్య శిక్షణ ఇవ్వటం జరుగుతుందన్నారు ఆసక్తి కలిగిన వారు ఎర్రుపాలెం కళాశాలలో ఈ శిక్షణ కోసం వెంటనే దరఖాస్తు చేసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

# నేడు ఖమ్మంకు రానున్న డిప్యూటీ సీఎం

- 28న ముదిగొండ, చింతకాని, బోనకల్‌లో డిప్యూటీ సీఎం పర్యటన
- పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేయనున్న భట్టి విక్రమార్క

**మధిర మే 26 ప్రభాతవార్త :**



మధిర శాసనసభ్యులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మంగళవారం రాత్రి ఖమ్మం కు రానున్నారు. రాత్రి ఖమ్మం ప్రజాభవన్లో బస చేయనున్న ఆయన బుధవారం ఉదయం మధిర నియోజకవర్గ పరిధిలోని ముదిగొండ చింతకాని బోనకల్ మండలాల్లో పర్యటించనున్నారు. సునీత ముదిగొండ మండలంలోని ఎడవల్లి గ్రామానికి చేరుకొని గ్రామంలోని శ్రీ యోగానంద లక్ష్మి నరసింహ స్వామి టెంపుల్ అభివృద్ధి పనులకు రూపాయలు 44.75 కోట్ల అంచనాకు చేపట్టమన్న పనులకు భూమి పూజ చేస్తారు. అనంతరం చింతకాని మండలం చేరుకొని కొనిజర్ల నుండి చింతకాని వరకు రూ.25 కోట్ల అంకణాతో చేపట్టనున్న రహదారి విస్తరణ, అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తారు . అనంతరం చింతకాని మండలంలో అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తారు. అనంతరం బోనకల్ మండలానికి చేరుకొని బోనకల్ మండల కేంద్రంలోని ఇందిరమ్మ డైరీ నుండి రావినూతల వరకు రూ.2.75 కోట్ల అంచనా తో చేపట్టనున్న రహదారి విస్తరణ పనులకు భూమి పూజ చేస్తారు. అనంతరం గార్లపాడు గ్రామానికి చేరుకొని రూ.2.23 కోట్ల అంచనాతో గార్లపాడు నుండి వయ రామాపురం మీదుగా నాగులవంచ వరకు నూతనంగా నిర్మించిన రహదారి నిర్మాణ పనులకు భూమి పూజ చేస్తారు. అక్కడినుండి నారాయణపురం గ్రామానికి చేరుకొని రావినూతలన నుండి వయా నారాయణపురం మీదుగా చిన్న బీరవల్లి గ్రామానికి మూడు కోట్ల 33 లక్షల అంచనాలతో చేపట్టనున్న పనులకు భూమి పూజ చేసేస్తారు. అనంతరం నారాయణపురం నుండి బోనకల్ చేరుకుని అక్కడ నుండి హైదరాబాద్ కు బయలుదేరు వెళ్తారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయ వర్గాలు వివరాలు వెల్లడించాయి.

# వరస చోరీలు

- జనం బెంబేలు
- భయాందోళనలో ప్రజలు
- పర్యవేక్షణ కరువు
- పట్టించుకోని పోలీసులు

**మణుగూరు, ప్రభాతవార్త, మే26 :**
వరస చోరీలతో మణుగూరు ప్రజలు బెంబేలెత్తున్నారు. ఈ నెలలోనే 20 ఇళ్లలో దొంగలు చోరీకి పాల్పడ్డారు. దొంగలు మణుగూరు మండలంలో హల్‌చల్ చేస్తున్నారు. వరసగా చోరీలు జరుగుతుండడంతో ప్రజలు భయాందోళన పడుతున్నారు. మణుగూరు పట్టణంలోని సుందరయ్యనగర్, బాపూజీ నగర్, అశోక్‌నగర్‌లో జరిగిన దొంగతనాలు మరవక ముందే మండలంలోని పీవీ కాలనీలో సుమారు 15 ఇళ్లల్లో చోరీ చేసి భారీగా నగదు, బంగారం, వెండి అభరణాలతో పాటు లాప్‌టాప్‌లు, టీవీలు ఎత్తుకెళ్లారు. మణుగూరు పట్టణంలో ఒక దొంగ పట్టపగలే నగల షాపులో 13 తులాల బంగారం దొంగిలించుకు పోయాడు. పగలు గస్తీ లేకపోవడం, రాత్రి పెట్రోలింగ్ సరిగా నిర్వహించకపోవడం వల్లనే దొంగతనాలు వరసగా జరుగుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎవరూ లేని ఇళ్లనే ప్రధానంగా టార్గెట్ చేసి దొంగలు చోరీ చేస్తూ ప్రజల్ని హడలెత్తిస్తున్నారు. పగలంతా రెక్కీ చేసి రాత్రి వేళ దర్జాగా వచ్చి అందినకాడికి దోచుకుంటున్నారు. మండల కేంద్రంలో ఎప్పుడు ఎక్కడ ఏమి జరుగుతందో తెలియని పరిస్థితి



నెలకొంది. ఇంత జరుగతున్న పోలీస్ అధికారులు నిమ్మకునీరెత్తిన్నట్లు వ్యవహరిస్తున్నారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షించి కట్టడి చెయాల్సిన పోలీసులు పరిశీలన మరిచి పిర్యాదులు తీసుకొని తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికీ అనేక చోరీల పిర్యాదులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పంధించి చోరీలపై ప్రత్యేక నిఘా ఉంచి ప్రజలకు రక్షణ కల్పించాలని పలువురు కోరుతున్నారు.

**- చోరీల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి**
**- మణుగూరు ఏరియా కార్మికసంఘాల నాయకులు**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీలో చోరీల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి. ఈ నెల 12న మణుగూరు ఏరియా పీవీకాలనీలోని 7క్వార్టర్లలో, ఈ నెల 23న మరో 7క్వార్టర్లలో దొంగలు చోరీలకు పాల్పడ్డారు. నగదు, బంగారం, వెండి అభరణాలతోపాటు లాప్‌టాప్‌లు, టీవీలు కూడా ఎత్తుకెళ్లారు. వరుసగా చోరీకి పాల్పడడంతో కాలనీవాసులు భయంతో వణికిపోతున్నారు. ప్రతిరోజు కాలనీల్లో పోలీసు, సింగరేణి సెక్యూరిటీ ఆధ్వర్యంలో రాత్రివేళల్లో పెట్రోలింగ్ నిర్వహించాలి. ప్రత్యేకంగా పోలీస్ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేయాలి. ఇప్పటికే మణుగూరు పోలీస్ సేన్టషన్‌లో ఫిర్యాదు చేసి, ఏరియా జీఎంకు వినతి పత్రం అందజేశాం.

**- వరస చోరీలపై నిఘాపెట్టాం**
**- మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి**



మణుగూరు మండల కేంద్రంతో పాటు పలు ప్రాంతాల్లో ఉదయం, రాత్రి వేళల్లో గస్తీ పెంచాం. ముఖ్యంగా రాత్రి వేళల్లో పెట్రోలింగ్ చేస్తున్నాం. తాళాలు వేసిన ఇళ్లలో ఎక్కువగా చోరీలు జరుగతున్నాయి. ఇతరప్రాంతాలకు వెళ్లే వారు ఇంటికి తాళంవేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలి, విలువైన బంగారం, వెండితో పాటు నగదును బ్యాంకులో ఉంచుకోవాలి. వరస చోరీలకు పాల్పడే వ్యక్తులపై నిఘాపెట్టాం.

# జిల్లాలో మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ బృంద సభ్యుల విస్తృత పర్యటన

**కొత్తగూడెం, మే 26 - ప్రభాతవార్త:**



జిల్లాలో మినిస్టరీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ కేంద్ర బృందం సభ్యులు రాకేష్ కుమార్ అండర్ సెక్రటరీ ( బడ్జెట్), అమిత్ కుమార్ సెక్షన్ ఆఫీసర్ జిల్లాలోని చంద్రుగొండ మండలంలో విస్తృతంగా పర్యటించారు. నాలుగు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా మొదటిరోజు బృంద సభ్యులు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటీల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలను బృంద సభ్యులకు వివరించారు. అనంతరం ఐ డి ఓ సి కార్యాలయంలో ఏర్పాటు చేసిన జలశక్తి కేంద్రమును బృంద సభ్యులు పరిశీలించారు. డి ఆర్ డి ఏ కార్యాలయంలో వివిధ శాఖ అధికారులతో సమావేశమై జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చండుగొండ మండలం తిప్పనపల్లి మరియు రావికంపాడు గ్రామాలలో బృంద సభ్యులు విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తిప్పనపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని పరిశీలించి ఉపాధి హామీ పథకం వేతన దారులు, స్వయం సహాయక సంఘ మహిళలు మరియు ఎన్ ఎస్ ఏ పి పెన్షనర్లతో ముచ్చటించారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇంట్లో పి ఎం ఎఫ్ ఎం ఈ పథకం కింద ఏర్పాటుచేసిన ఊరగాయ తయారీ యూనిట్ను పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ పథకం కింద గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న నర్సరీ, అవెన్యూ తోటలు మరియు ప్రాథమిక పాఠశాలలో ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన కిషన్ షెడ్ పనులను మరియు పౌల్ట్రీ షెడ్ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం రావికంపాడు గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం కింద మునగ తోటల పెంపకం, పశువుల షెడ్, బృహత్ పల్లె ప్రకృతి వనాలు, నర్సరీ, కొబ్బరి గట్టు తోటల పెంపకం ను పరిశీలించి తగు సూచనలు చేశారు.



# ఆర్ఎంపీలు, ప్రైవేటు ల్యాబ్ నిర్వహకులు నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదు

- ల్యాబ్‌లలో ధరల పట్టికను ఏర్పాటు చేయాలి
- ప్రైవేటు ఆసుపత్రుల వ్యర్థాలు ఎక్కడ పడితే అక్కడ వేయరాదు
- ల్యాబ్, ఆసుపత్రులలో అర్హులైన సహాయకులనే నియమించాలి
- నిబంధనలు అతిక్రమించిన డాక్టర్లపై కఠిన చర్యలు
- ఐటిడిఏ పీవో బీ.రాహుల్

**భద్రాచలం, ప్రభాతవార్త :**
మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాల నుంచి భద్రాచలం ఏరియా ఆసుపత్రికి వచ్చే రోగులకు వివిధ టెస్టులు మరియు స్కానింగ్, ఎక్స రేలు తీయించుకోవడానికి ప్రైవేట్ ల్యాబ్‌లకు పంపించడం వలన అర్హత లేని ల్యాబ్ అసిస్టెంట్లతో టెస్టులు చేయించి అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. సోమవారం సాయంత్రం ఐటిడిఏ సమావేశం మందిరంలో భద్రాచలంలోని ప్రైవేట్ డాక్టర్లతో మరియు ల్యాబ్ అసిస్టెంట్లతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలోని మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాల నుండి ఎక్కువ శాతం నిరుపేదలైన గిరిజనులు ఏరియా ఆసుపత్రికి వస్తూ ఉంటారని వారికి వివిధ రకాల టెస్టుల కోసం ప్రైవేట్ ల్యాబ్ లకు వస్తూ ఉంటారని వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని అర్హత లేని ల్యాబ్ అసిస్టెంట్లకు వివిధ రకాల టెస్టులు చేసి



అధిక ధరలు వసూలు చేస్తున్నట్లు వివిధ కథనాలు వినిపిస్తున్నాయని అందుకు ప్రైవేట్ ల్యాబ్‌లు నిర్వహించేవారు గిరిజనుల నుండి మినిమం ఛార్జీలను మాత్రమే వసూలు చేయాలని అలాగే వివిధ రకాల టెస్టులకు మరియు ఐసీయూలో బెడ్ చార్జెస్, ఇతర రకాల టెస్టులకు సంబంధించిన బోర్డులు ఏ టెస్ట్ కి ఎంత చార్జీ వసూలు చేస్తారో రేట్ల ప్రకారం ల్యాబ్ ముందు డిస్ప్లే చేయాలని, అర్హత కలిగిన ల్యాబ్ అసిస్టెంట్లు మాత్రమే వివిధ రకాల టెస్టులు నిర్వహించేలా చూడాలని, ప్రైవేట్ ఆసుపత్రి నిర్వహించే డాక్టర్లు బయో మెడికల్ వేస్ట్ మేటీరియల్ ప్రతిదీ డంపింగ్ యార్డులలో వేస్తున్నారని ఇకముందు అలా జరగకుండా చూడాలని, త్వరలో గ్రామపంచాయతీ అధికారులు, వైద్య శాఖ అధికారులతో ఒక బృందాన్ని సర్వే చేయడానికి నియమిస్తున్నామని, ప్రతి ఒక్కరు బయో మెడికల్ వేస్టేజ్ ని ఇష్టం వచ్చినట్టు ఎక్కడబడితే అక్కడ వేయకుండా చూడాలని, నిబంధనలు అతిక్రమించిన డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతివారం నర్సింగ్ పూర్తిచేసిన బాలికలు జీవనోపాధి కల్పించడానికి దరఖాస్తులు పెట్టుకుంటున్నారని అర్హత ఉన్నవారికి మీ ఆసుపత్రులలో నియమించి వారికి జీవన భృతి కల్పించాలని ముఖ్యంగా పివిటిజి గ్రామాలలో నర్సింగ్ శిక్షణ తీసుకున్న విద్యార్థులు ఉన్నారని తప్పకుండా ప్రైవేట్ డాక్టర్లు వారికి జీవనోపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆస్పత్రికి డెలివరీకి వచ్చే గర్భిణీలు కానీ పేషెంట్లు కానీ డాక్టర్లు చెప్పిందే వింటారని వారికి అర్థమయ్యే రీతిలో తగిన సూచనలు సలహాలు ఇచ్చి గర్భిణీలకు నార్మల్ డెలివరీ అయ్యేలా చూడాలని, రోగులకు సరియైన వైద్య చికిత్సలు చేయాలని, ప్రస్తుతం భద్రాచలంలో 14 మంది ఆర్ఎంపీ డాక్టర్లు పనిచేస్తున్నారని, చర్ల మండలంలో అధికంగా ఉన్నట్లు మా దృష్టికి వచ్చిందని, ఆర్ఎంపీ డాక్టర్లు వారి తహతకు మించి వైద్యం చేయకూడదని, మీ దగ్గరకు వచ్చే గిరిజనుల వద్ద అధిక చార్జీలు వసూలు చేయకూడదని, నిబంధనలకు మించి అధిక చార్జీలు వసూలు చేసే ఆర్ఎంపీ డాక్టర్లపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఎంహెచ్వో డాక్టర్ చైతన్య, ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకుడు రామకృష్ణ, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ సుదర్శన్, డాక్టర్ రమేష్ చంద్ర, డాక్టర్ స్పందన, ప్రోగ్రాం అధికారి రాము, ప్రైవేట్ ల్యాబ్ యూనియన్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నత్త నడకన బీటీ రహదారి పనులు

- కంకర తేలడంతో వాహనదారులు ఇక్కట్లు
- బిల్లులు రాలేదని ఆలస్యం అవుతున్న పనులు

**కారేపల్లి, మే 25,ప్రభాతవార్త :**



అధ్వానంగా రహదారి మార్గం తయారైందని ఎన్నో ఇబ్బందులు పడ్డ బాధిత గ్రామాల ప్రజలు 8 కోట్ల రూపాయల వ్యయంతో రహదారి పనులు ప్రారంభించడంతో ఇబ్బందులు తొలగుతాయని ఆశించిన ప్రజలకు నత్త నడకన బీటీ రహదారి పనులు జరుగుతుండడంతో వాహనదారులు నానా ఇక్కట్ల పాలవుతున్నారు. కంకర తేలిన రహదారి మార్గంలో తరచుగా వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. పూర్తి చేసిన పనులకు బిల్లులు చెల్లింపులు జరగకపోవడంతో నిర్మాణపు పనులు ముందుకు సాగట్లేదు. ఈ మార్గంలో ఇటీవల గుంపెల్ల గూడెం గ్రామానికి చెందిన దారుడు రహదారి మార్గంపై ప్రమాదం జరగడంతో తీవ్ర గాయాలై ప్రస్తుతం వైద్య చికిత్స పొందుతున్నారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి సింగరేణి మండలం కారేపల్లి పేరుపల్లి రహదారి మార్గం ఆరు కోట్ల రూపాయలతో రావోజి తండా ఆ ప్పాయి గూడెం వరకు రెండు కోట్ల రూపాయల వ్యయంతో ఇటీవలే రహదారి నిర్మాణ పనులు ప్రారంభించారు. దీంతో రహదారి నిర్మాణం పూర్తవుతుందని త్వరలోనే ఇబ్బందులు తలుగుతాయని ఆశించిన ప్రజలకు నిరాశ ఎదురయింది. రహదారి పనులు సంబంధిత కాంట్రాక్టర్ త్వరితగతిన చేపట్టారు. పేరుపల్లి గ్రామంలో సీసీ రహదారి మార్గం ఏర్పాటు పూర్తయింది. అదేవిధంగా రావోజి తండా నుండి సూర్య తండా వరకు రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయి ఇప్పటికే రెండు కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు పెట్టిన జరిగిన పనులకు బిల్లులు చెల్లింపులు జరగకపోవడంతో పనులలో తీవ్ర జాప్యం జరుగుతుంది. వర్షాకాలం ప్రారంభమవుతున్న తరుణంలో ఈ రహదారి మార్గంలో ప్రయాణం చేయాలంటే నానా అవస్థలు పడవలసి వస్తుంది. ప్రభుత్వం బిల్లుల చెల్లింపులో ఆలస్యం చేస్తుండడంతో నిర్మాణ పనులు ఆలస్యం అవుతున్నట్లు తెలుస్తుంది. భారీగా వర్షాలు కురిస్తే ఈ మార్గంలో ప్రయాణం చేయాలన్న ఇబ్బందికరంగా ఉంటుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్వరితగతిన బీటీ పనులు పూర్తయ్యేల చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# శవాలు అప్పగించకుండా ఆనవాళ్లు, సాక్ష్యాలు తారుమారు చేసే కుట్ర..?

**-మృతదేహాలను అప్పగించి అంత్యక్రియలు జరిగేలా చూడాలి**
**-సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు**




ఖమ్మం, మే 26, ప్రభాత వార్త : మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు, ఇతర తెలుగు రాష్ట్రాల నేతలు మే 21 నాడు జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెంది 6 రోజులైనా బంధువులకు వారి మృతదేహాలను అప్పగించక పోవడం కేంద్ర, రాష్ట్ర బీజేపీ, ఏపీ కూటమి ప్రభుత్వ ఫాసిస్టు దుర్మార్గానికి నిదర్శనమని, బీజేపీ, టీడీపీ సర్కార్లు చచ్చిన శవాలకు కూడా భయపడి, శవాలతో యుద్ధం చేస్తున్నాయని సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు దుయ్యబట్టారు.సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆ సంఘం కేంద్ర కమిటీ సహాయ కార్యదర్శి, తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు మాట్లాడుతూ.. ఇప్పటికైనా మృత దేహాలను బంధువులకు అప్పగించాలని, అంత్యక్రియలు గౌరవప్రదంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్బంధం, బెదిరింపులు ఆపాలని డిమాండ్ చేశారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన వారి మృతదేహాలను అప్పగించడానికి 6 రోజులుగా అలస్యం చేయడములో ఆనవాళ్ళ, సాక్ష్యా లను కనిపించకుండా చేసే కుట్ర ఉందని ఆరోపించారు. ప్రభుత్వ ల, పోలీసుల ఈ దుర్మార్గ వైఖరి చూస్తే పట్టుకువచ్చి కాల్చి చంపినట్లు వచ్చే వార్తలను విశ్వసించేలా ఉందని ఆరోపించారు. మధ్య భారతంలో నరమేధం సృష్టిస్తున్నారని, సరిహద్దులలో చేసే యుద్ధం దండకారణ్యంలో చేస్తున్నారని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఫాసిస్టు విధానంలో భాగంగానే ఇది జరుగుతున్నదని అన్నారు. అక్కడ దొరికే 29 రకాల విలువైన ఖనిజాలా కోసం కార్పొరేట్ కంపెనీల లాభాల దాహం కోసం ఈ నరమేధం చేస్తూ, రక్త పిపాసులుగా మారారని ఆరోపించారు. ఇప్పటికైనా నరమేధం ఆపి, శాంతి చర్చలు జరపాలని, శవాలను బంధువులకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు జోక్యం చేసుకొని, నరమేధం ఆపాలని, ఎన్కౌంటర్ లపై, ఆదివాసుల మరణాలపై న్యాయవిచారణ జరపాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర నాయకుడు గోకినేపల్లి వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ.. మాజీ శాసన సభ్యులు గుమ్మడి నర్సయ్యని, ఇతర రాజకీయ, ప్రజాసంఘాల నేతలను జియానేపేట పోనియకుండా అడ్డుకోవడాన్ని తీవ్రంగా ఖండిచారు. అలానే జిల్లాలో, రాష్ట్రంలో పోడు భూములకు ఇంకా అన్నింటికీ పట్టాలు ఇవ్వలేదని, అలానే వారికి అన్ని రకాల రుణాలు, సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు గుర్రం అచ్చయ్య, ఆవుల వెంకటేశ్వర్లు, గండమళ్ళ రామయ్య, ఝాన్సీ, మలీదు నాగేశ్వర్ రావులు పాల్గొన్నారు.




## ఖమ్మం బాధితుడు... నేరస్తులు ఆంధ్ర

**-కోటి 62 లక్షలు అకౌంట్ మోసం**
**-విజయవాడలో ముగ్గురు అరెస్ట్**
**-ఖమ్మం సైబర్ కోర్టులో హాజరు**
**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్తు**



క్రైమ్ ఖమ్మం మే 26 ప్రభాతవార్త : ఆన్లైన్ ట్రేడింగ్ ఇన్వెస్ట్మెంట్ బారినపడి మోసపోతూనే ఉన్నారు, ఒకరా ఇద్దరా ప్రతిరోజు ఏదోచోట తెలిసి తెలియక ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి, తక్కువ డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి నమ్మక ద్రోహానికి పాల్పడుతున్నారు, తాజాగా సోమవారం ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి, కమిషనరేట్ పరిధిలోని బోనకల్లు మండలానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ కు ఆన్లైన్ ట్రేడింగ్ ఆశ చూపాడు, ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని నమ్మించి ట్రేడింగ్ లింకుల ద్వారా వెలుగులోకి వచ్చింది, సుమారు కోటి 62 లక్షల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో కొంత డబ్బు అకౌంట్ వెళ్ళింది, షేక్ సుభాని అనే వ్యక్తిని అరెస్టు చేసి విచారించారు, ఈ విచారణలో నేరం చేసినట్లు ఖమ్మం సైబర్ పోలీసులు ఎదుట అంగీకరించాడు, ఈ సందర్భంగా కమిషనర్ ఆదేశాలుపురస్కరించుకొని ఖమ్మం నుండి సైబర్ పోలీసులు విజయవాడ చేరుకున్నారు, ఆంధ్రాలోని ఎన్టీఆర్ జిల్లా పరిధిలో ముగ్గురు అరెస్ట్ చేసి ఖమ్మం తరలించారు, బాధితుడు ఖమ్మం కావడం, నేరస్తులది విజయవాడ, ఈ మేరకుదాసరి సునీల్ కుమార్ సుదలగుంట్ల సాయి కృష్ణ తో కలిపి ముగ్గురు నిందితులను అరెస్టు అనంతరం రిమాండ్ కు తరలించారు, ఈ కేసు విచారణ చేదించిన సైబర్ క్రైమ్ డిఎస్పి సిహెచ్ ఆర్ వి ఫణిందర్ ,ఇన్స్పెక్టర్ యూసుఫ్ అలీ, సబ్ ఇన్స్పెక్టర్లు, రంజిత్ కుమార్, విజయ్ కుమార్, సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ల సిబ్బందిని కమిషనర్ అభినందించారు

# గురుకుల సెక్రెటరీ నిర్వాకం పేద విద్యార్థులకు శాపం

**-రాష్ట్రంలో 12 ఎస్సీ గురుకులాలలో ఇంటర్ విద్యకు సమాధి**
**-జిల్లా అడిషనల్ కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి వినతి**
**-పిడిఎస్ యు రాష్ట్ర సహాయకార్యదర్శి వెంకటేష్,లక్ష్మణ్**

ఖమ్మం విద్యా విభాగం మే 26, ప్రభాత వార్త: పేద విద్యార్థులకు ఉచిత వసతి, విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటుచేసిన గురుకుల విద్యావ్యవస్థను బ్రష్టుపట్టిస్తూ ఇంటర్ అడ్మిషన్స్ కళాశాలలను తొలగించడం, అదేవిధంగా గత 12 ఏండ్లుగా గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను ఆదుకోవాలని నిర్లక్ష్యంగా తొలగించడం దుర్మార్గమని తక్షణమే గురుకుల సెక్రెటరీ అలుగు వర్షిణి తొలగించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థుల ఐక్యత(పిడిఎస్ యు) తెలంగాణ రాష్ట్ర సహాయకార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ డిమాండ్ చేశారు. పిడిఎస్ యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ గురుకులాల్లో ఇంటర్ విద్యను కొనసాగించాలని కోరుతూ సోమవారం గ్రీవెన్స్ డే లో అడిషనల్ కలెక్టర్ పిన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యూ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ లు మాట్లాడుతూ.. ఈ గురుకులాల ద్వారా ఎంతోమంది పేద విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుకునే స్తోమత లేకనే ఎస్సీ గురుకులాల్లో చదువుకుంటున్నారు. ఆలాంటి విద్యార్థులకు ఇంటర్ విద్యను దూరం చేయడం సమంజసం కాదన్నారు. గురుకులాల్లో సెక్రెటరీ గా పనిచేసిన ఎవ్వరూ కూడా విద్యార్థులను విద్యకు దూరంచేసే ఇలాంటి దారుణ సంఘటనలకు పాల్పడలేదన్నారు. తక్షణమే గురుకుల సెక్రటరీ తొలగించాలని డిమాండ్ చేశారు. ముగ్గురు మంత్రులున్నటువంటి ఉమ్మడి జిల్లాలో కూసుమంచి, సత్తుపల్లి, భద్రాచలం కేంద్రంగా ఉన్నటువంటి ఇంటర్ గురుకులాలను తొలగించడం దారుణమని మంత్రులు నిద్రపోతున్నారా? అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా మూసివేసిన12 ఎస్సీ గురుకులాల్లో విద్యను కొనసాగించాలని, తొలగించిన కాంట్రాక్ట్ ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా నాయకులు సందీప్ ప్రసాద్, పేరాల వెంకటేష్, అనిల్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## మే 28న జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి అధికారి మాధవి**

ఖమ్మం, మే 26, ప్రభాత వార్త: ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 28న బుధవారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్. మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏ.యు. స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లో.. సెంటర్ మేనేజర్/ఈ.ఆర్.ఓ./ఎల్.పి.ఓ. సంబంధిత 20 ఖాళీల ఉద్యోగాలకు 18 నుండి 35 సంవత్సరాల వయస్సు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ అర్హత గల పురుష అభ్యర్థులు, శ్రీరామ్ చిట్స్ అండ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో.. బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ సంబంధిత 50 ఖాళీల ఉద్యోగాలకు 20 నుండి 35 సంవత్సరాల వయస్సు, డిగ్రీ అర్హత గల పురుష అభ్యర్థులు అర్హులని, ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మం నందు ఉన్నాయని, ఎంపికైన వారికి వేతనం 15 వేల నుండి 20 వేల వరకు ఉంటుందని తెలిపారు.మొత్తం 70 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు, తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ కార్మికులకు శిక్షణ

ఖమ్మం కార్పొరేషన్ మే 26 ప్రభాతవా ర్త



ఖమ్మం మునిసిపల్ కార్పొ రేషన్ ఆధ్వర్యంలోనమస్తే సంస్థ సహకారంతో నగర శుభ్రతా సిబ్బందికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమం సోమ వారం నిర్వహించారు. మురుగునీటి వ్యవస్థను సురక్షితంగా నిర్వహించటం, స్లడ్జ్ శుభ్రం చేయడం, శుభ్రత పనులకు అవసరమైన పరికరాల వాడకం, ప్రమాదాలను ఎలా నివారించుకోవాలి వంటి విషయాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బందికి మురుగు లైన్లను ఎలా శుభ్రం చేయాలో ప్రత్యక్షంగా చూపిస్తూ శిక్షణ ఇస్తున్నారు. ముఖ్యంగా గ్లోవ్స్, బూట్లు, మాస్కులు, ప్రొటెక్షన్ డ్రెస్ వంటివి ధరించడం వల్ల ఆరోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చని వివరించారు.అలాగే విషవాయువుల ప్రమాదాల గురించి, వాటిని గుర్తించే గ్యాస్ డిటెక్టర్లు, ఇతర భద్రత పరికరాలు ఎలా ఉపయోగించాలో కూడా నేర్పిస్తున్నారు.ఈ శిక్షణలో భాగంగా, జాతీయ సఫాయ్ కర్మచారి ఆర్థిక అభివృద్ధి సంస్థ (ఎన్ఎస్కేఎఫ్డీసీ) అందిస్తున్న ఆర్థిక సహాయం, నైపుణ్యాభివృద్ధి పథకాల గురించి కూడా అవగాహన కల్పిస్తున్నారు. దీని వల్ల శానిటేషన్ సిబ్బందికి భద్రతతో పాటు వారి భవిష్యత్తుకి మద్దతు లభించనుంది.ఈ కార్యక్రమం శుభ్రతా కార్మికుల గౌరవం, భద్రత, అభివృద్ధి కోసం తీసుకున్న మంచి ముందడుగు సాగుతుందని తెలియజేయడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్వైజర్ సాంబయ్య మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖక అధికారులకు కృతజ్ఞతలు తెలిపిన కొర్లబోడు తండా గ్రామ ప్రజలు

రఘునాథపాలెం మే 26 ప్రభాత వార్త.



రఘునాథపాలెం మండలంలోని కొర్లబోడు తండ గ్రామపంచాయతీలో ఉన్న లోవోల్టేజ్ సమస్యను మండల యూత్ ప్రెసిడెంట్ భూక్యా చిన్నయ్య నాయక్ విద్యుత్ అధికారులు డి ఈ రామారావు ఏడి యం సంజయ్ కుమార్ ఏ ఈ భద్రం దృష్టికి తీసుకువెళ్లగా నిమిషం కూడా ఆలస్యం చేయకుండా వెంటనే సానుకూలంగా స్పందించి అతి తక్కువ కాల వ్యవధిలో కొర్లబోడుతండా లోని పాత ట్రాన్స్ఫారంను తొలగించి కొత్త గా 25రేజు సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫారం పెట్టడం జరిగింది. ఇట్టి విషయం పై కొర్లబోడు తండా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా విద్యుత్ శాఖకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు

## 29న స్వరమాధురి సంగీత విభావరి

ఖమ్మం కల్చరల్ మే 26 ప్రభాతవార్త: నటరత్న ఎన్టీ రామారావు జయంతిని పురస్కరించుకొని ఈనెల 29న గురువారం సాయంత్రం ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ భవనం కళా వేదికగా స్వరమాధురి కల్చరల్ యూనిట్ ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి జరుగుతుందని అధ్యక్ష ఉపాధ్యక్షులు ఆదిరాజు పురుషోత్తమరావు , ఆరేపల్లి పున్నయ్య తెలిపారు . సోమవారం ఇందుకు సంబంధించిన కరపత్రాన్ని వారు విడుదల చేశారు . సంగీత విభావరిలో ప్రముఖ గాయకులు అంతర్జాతీయ గాయని మాలతి , గాన విరాట్ పున్నయ్య , విలక్షణ గాయని స్వప్న , బహుగళ గాయకుడు శేఖర్ బాబు , మధుర గాయని కీర్తన , గాన కిరీటి ఇశ్రాయేలు , మెజీలక్ష్మణ్ , ఝాన్సీ , పావని తమ గీతాలతో అలరించనున్నారని వివరించారు . ఈ కార్యక్రమంలో పురుషోత్తమరావు , పున్నయ్య , విద్యాసాగర్ , శేఖర్ బాబు పాల్గొన్నారు .



# యంత్రాల పనిగంటలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి

**- మణుగూరు ఏరియాలో పర్యటించిన డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్వీ సూర్యనారాయణ**



**మణుగూరు, ప్రభాతవార్త, మే26 ః**

యంత్రాల పనిగంటలు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(ఆపరేషన్స్) ఎల్వీ సూర్యనారాయణ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఏరియా జీఎం దుర్గం రామచందర్‌తో కలిసి పీకేఓసీ-2, కేసీహెచ్‌పీలను పరిశీలించారు. అనంతరం ఆయన ఏరియా ధికారులతో మాట్లాడుతూ మణుగూరు ఏరియాలో ప్రతి ఏటా పెరుగుతున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించేందుకు శ్రామీక శక్తితో పాటు యాంత్రిక శక్తిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. 2025-26 సంవత్సరం ఏరియా నిర్దేశిత లక్ష్యమైన 115 లక్షల టన్నులను సాధించేందుకు సమిష్టికృషి చేయాలన్నారు. రక్షణతో కూడిన ఉత్పత్తి ముఖ్యం అన్నారు. బీటీసీఎస్‌కు ప్రతి రోజు 15వేల టన్నుల బొగ్గు సరఫరా చేయాలన్నారు. వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున బొగ్గు ఉత్పత్తికి అంతరాయం లేకుండా ముందుస్తు చర్యలు తీసుకోవాలని, అవసరమైన మోటర్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీటీపీఎస్ సీఈ బి.బిచ్చన్న. ఏజీఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, పీకేఓసీ పీవో లక్ష్మీపతిగౌడ్, ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, డీజీఎంలు కె.వెంకట్రావు, నాగరమేష్, గౌడే తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- బిజెపి మండల అధ్యక్షుడు శివ ప్రసాద్**

**పినపాక ప్రభాతవార్త, మే 26:**

రోజురోజుకీ విస్తృతంగా పెరిగిపోతున్న సైబర్ నేరల పట్ల విద్యార్థులు,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బిజెపి మండల అధ్యక్షుడు శివ ప్రసాద్ అన్నారు. ఈ సందర్బంగా అయన సోమవారం మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు బ్యాంక్ అకౌంట్ లలో నగదు దోచుకోవడమే లక్ష్యంగా ఆన్లైన్ నేరాలకు పాల్పడుతున్నారన్నరు.ప్రజలు సైబర్ నేరాల భారీనపడకుండా కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన విషయాలను ప్రజలు తప్పనిసరిగా పాటించలన్నారు. అందులో భాగంగా బ్యాంకు ఖాతా ఓటిపిని,పాస్వర్డ్ ఎవరితో పంచుకోకవద్దని, ఏదైనా గుర్తుతెలియని నెంబర్ నుండి ఫోన్ చేసి మేము మీకు తెలిసిన వాళ్ళం మాకు డబ్బు అవసరం ఉంది అని మాయమాటలు చెప్పిన నమ్మి నగదు బదిలీ చేయకూడదు అన్నారు.అదేవిదంగా మేము పోలీసులం లేదా న్యాయవ్యవస్థలో పనిచేసేవాళ్లం నీపైన ఫలానా కేసు నమోదు అయ్యింది దాన్నే కొట్టేసేందుకు తగిన ఖర్చు ఉంటుంది దానిని మాకు పంపితే మేము కేస్ ముగిస్తాను అని చెప్తే నమ్మవద్దన్నారు.ప్రజలు జాగ్రత్తగా ఉండాలని.సైబర్ నేరల బాధితులు తమ ఫిర్యాదుని పోలీస్ స్టేషన్లో ఇవ్వలని, పోలీస్ అధికారులు సైతం ఇలాంటి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని అయన కోరారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు

**- క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించిన మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి**



**కారేపల్లి మే 26 ప్రభాతవార్త :**

శారీరక మానసిక ఆరోగ్యానికి క్రీడలు దోహదపడతాయని తొడితల గూడెం మాజీ సర్పంచ్ బానోత్ కుమార్, మాజీ ఎంపిటిసి పెద్ద బోయిన ఉమాశంకర్ అన్నారు . కారేపల్లి మండలం తొడితల గూడెం గ్రామపంచాయతీ పంతులు నాయక్ తండా కింగ్స్ యూత్ ఆధ్వర్యం లో సోమవారం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందన్నారు. యూత్ నాయకులు తేజావత్ రాంజిలాల్, కెలోత్ కోటేష్ మాట్లాడుతూ పలు గ్రామాల నుండి 20 టీములు వచ్చాయన్నారు. విజేతలకు ప్రధమ ద్వితీయ బహుమతులుగా 10 వేలు,5 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఐదు రోజులపాటు ఈ క్రీడలు జరుగుతాయని, గెలుపొందిన జట్లకు చివరి రోజు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలోథామస్,శ్రీనివాస్,గణేష్,చందు,శ్యామ్, సిద్దు, చిట్టిబాబు, విఠల్, సంజయ్ కుమార్, నరేష్ ,బోడ శివ ,రవీందర్, భీమ్ సింగ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**- ఎమ్మెల్యే కోరం కనకయ్య**



**కామేపల్లి, మే 26 ప్రభాతవార్త:**

నిరుపేద ల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చే స్తుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనక య్య అన్నారు.సోమవారం కామేపల్లి రైతు వేదికలో 65 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదా రులకు, 27 మంది సీఎంఆర్ఎఫ్ లబ్ధిదా రులకు చెక్కులు పంపిణీ చేశారు.అనంత రం ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చి న హామీలను రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటి గా అమలు చేస్తుందని అన్నారు.ఈ కార్య క్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ స భ్యులు రాంరెడ్డి గోపాల్ రెడ్డి,డిసిసిబి డైరె క్టర్ మేకల మల్లిబాబు యాదవ్,తాసిల్దార్ సిహెచ్ సుధాకర్,ఎంపీడీవో జి.రవీందర్, సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీరభ ద్రం,ఉపాధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబా బు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాలోత్ బావ్ సింగ్, గుగులోత్ గబ్రు నాయక్,మం డల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసిం హారెడ్డి,మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్ల మోతు లక్ష్మయ్య,రామ్ రెడ్డి జగన్నాథ్ రె డ్డి,డీఎస్, ఆర్.గోపిరెడ్డి,సునీత లక్ష్మీనారా యణ,చల్లా మల్లయ్య.యువజన కాంగ్రెస్ నేత దొడ్ల వేణు,జక్కంపూడి వెంకటేశ్వ ర్లు,గుగులోత్ గోపి, బోడ రాజేష్,ఎల్.వినో ద్,జి.రమేష్,కామేపల్లికి చెందిన టిడిపి నాయకులు వెగ్గళం సత్యనారాయణ తది తరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌కు రైతులంతా హాజరు కావాలి

**- కామేపల్లి ఏవో బి.తారా దేవి**



**కామేపల్లి, మే 26 ప్రభాతవార్త:**

కామేపల్లి రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫ రెన్స్ ను మంగళవారం ఉదయం 10 గం టల నుండి 11 గంటల వరకు నిర్వహిస్తు న్నట్లు మండల వ్యవసాయ అధికారి భూక్యా తారా దేవి సోమవారం తెలిపారు . వానాకాలం సాగుకు సమాయత్తం అనే అంశం పై రైతులకు శాస్త్రవేత్తలు సలహా లు,సూచనలు అందజేస్తారని తెలిపారు. రైతులు ఈ సదవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతులు త మ సందేహాలను కూడా నివృత్తి చేసుకోవచ్చని తారా దేవి తెలిపారు.




## హరిష్‌కు సన్మానం

**మణుగూరు, ప్రభాతవార్త, మే26 ః**



మణుగూరు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఖమ్మం పోలీస్ కమిషనరేట్‌కు వెళ్తున్న కానిస్టేబుల్ జి.హరీష్‌ను స్థానిక డీఎస్పీ కార్యాలయంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వి.రవీంద్రారెడ్డి, ఏడూళ్ల బయ్యారం సీఐ వెంకటేశ్వర్లు, పీసీలు సామల వెంకటేశ్వర్లు, రాజ్‌కుమార్, వేణు, హోంగార్డు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో జాబ్‌మేళా ఏర్పాటు చేయాలి

**- పినపాక ఎమ్మెల్యే పాయంకు ఐఎఫ్‌టీయూ వినతి**

**మణుగూరు, ప్రభాతవార్త, మే26 ః**



మణుగూరులో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు సింగరేణి సంస్థ సహకారంతో జాబ్‌మేళా నిర్వహించాలని కోరుతూ సోమవారం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేవ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్డీ నాసర్‌పాషా, అంగోత్ మంగీలాల్, శివరామకృష్ణ, నాగేశ్వరరావు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ క్యాంప్ ఆఫీసుపై దాడి దుర్మార్గం

**- బీఆర్ఎస్ పట్టణ సోషల్‌మీడియా అధ్యక్షురాలు బి.పుష్పలత**



**మణుగూరు, ప్రభాతవార్త, మే26ః**

సిరిసిల్లలో ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంప్ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడిచేయడం దుర్మార్గమని ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఆర్ఎస్‌పార్టీ మణుగూరు పట్టణ సోషల్‌మీడియా అధ్యక్షురాలు బానోత్ పుష్పలత అన్నారు. ఆమె సోమవారం మణుగూరు బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ దాడి ప్రజాస్వామ్య విలువలకు శాంతిభద్రతలకు విరుద్ధంగా ఉందని, ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే ఫోటో ఏర్పాటుచేయకపోవడాన్ని ప్రశ్నించినందుకు బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్‌నాయకులు దాడికి దిగడం హేయమైనచర్య అన్నారు. ఈ దాడికి పాల్పడిన కాంగ్రెస్ నాయకులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## క్షయ వ్యాధి గ్రస్తులకు చేయూతనివ్వాలి..

ఇల్లందుటౌన్, మే 26, ప్రభాతవార్త:



క్షయ వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకోవడానికి ధనవంతులు చేయూతనివ్వాలని డాక్టర్ మురళి కృష్ణ కోరారు. సోమవారం రొంపేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్రాన్యూల్ కార్పొరేట్ సంస్థ వారు అక్షయపాత్ర అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా పంపించిన న్యూట్రిషనల్ కిట్లను క్షయ వ్యాధి రోగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ క్షయ వ్యాధి అంతానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలన్నారు. అధిక ప్రోటీన్ కలిగిన మాంసాహారం, చికెన్, చేపలు, గుడ్లు, పన్నీరు, పాలు, పాల పదార్థాలు, చిక్కుడు జాతి ఉత్పత్తులు, డ్రై ఫ్రూట్స్ మొదలగునవి అధికంగా తీసుకోవాలన్నారు. దీని మూలంగా క్షయ వ్యాధి ద్వారా క్షీణించిన ఊపిరితిత్తుల కణజాలం త్వరగా అభివృద్ధి చెంది వ్యాధిగ్రస్తుడు చాలా త్వరగా కోలుకుంటాడని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ జిల్లా కావడం వల్ల పేదరికం ఎక్కువ కాబట్టి ఈ సమస్యను గుర్తించిన గ్రాన్యూల్ స్వచ్ఛంద సంస్థ వారు పెద్ద మనసుతో క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషనల్ కిట్లు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని కొనియాడారు వీరిలాగే సమాజంలోని పారిశ్రామిక వేత్తలు, ధనవంతులు, స్వచ్ఛంద సంస్థలు సైతం క్షయ వ్యాధిగ్రస్తులకు తమ వంతు సహాయంగా మంచి పోషకాహారం స్వచ్ఛందంగా అందజేసి వ్యాధిగ్రస్తులు త్వరగా కోలుకోవడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్ష్యంగా పెట్టుకున్న 2025 సంవత్సరం కల్లా క్షయ వ్యాధి అంతానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా. కవిత, ఇల్లందు డివిజన్ క్షయ యూనిట్ అధికారి శంకర్, హెచ్ఈఓ రాజు, పిహెచ్ఎన్ చంద్రకళ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకులపై లాఠీ చార్జి కాంగ్రెస్ సర్కార్ వైఫల్యమే

ఇల్లెందు అర్బన్, మే 26, ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడికి కొందరు కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించగా అడ్డుకున్న బిఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గుండాల దాడి మరియు పోలీసుల లాఠీచార్జ్ ని ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు, మాజీ జిల్లా అధ్యక్షులు దిండిగాల రాజేందర్ తీవ్రంగా ఖండించారు. సోమవారం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో భారత రాష్ట్ర సమితి నాయకులపై దాడులు పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాంపు కార్యాలయం పై దాడికి యత్నించిన కాంగ్రెస్ గుండాలను వదిలిపెట్టి అడ్డుకున్న బిఆర్ఎస్ నాయకులపై లాఠీ చార్జి చేయడం అనేది హేయమైన చర్య అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం గద్దనెక్కినప్పటి నుంచి అన్యాయాన్ని ఎదిరించిన ప్రతిచోట పోలీసులతో లాఠీచార్జీ చేయిస్తుందని, మొన్న లగచర్లలో అమాయక గిరిజనులపై లాఠీచార్జి చేయడంతో పాటు, హైదరాబాద్ సెంటర్ యూనివర్సిటీ భూముల వేలాన్ని కూడా అడ్డుకున్న విద్యార్థులపై కూడా పోలీసులతో లాఠీచార్జి చేయడంఅనేది బాధ్యతలేని సర్కారు వైఫల్యం అని మండిపడ్డారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి పోలీసులతో పరిపాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రజలందరూ గమనిస్తున్నారని భవిష్యత్తులో తగిన రీతిలో కచ్చితంగా సమాధానం చెప్పి తీరుతారని హెచ్చరించారు.

## ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలి

ఇల్లెందు అర్బన్, మే 26, ప్రభాతవార్త:



జూన్ 2న జెకె కాలనీలోని బ్లాక్ డైమండ్ స్టేడియంలో జరగనున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని సేవా అధ్యక్షురాలు వీసం రమ కోరారు. సోమవారం స్థానిక వైసీఓఏ క్లబ్ లో జరిగిన సేవాసమితి సభ్యుల సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ ఉత్సవాలలో భాగంగా సింగరేణి యాజమాన్యం నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు, సేవా స్టాల్స్, తెలంగాణా పరుగు మొదలగు వాటిలో సేవా సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జీవి. మోహన్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి కె. సాయి స్వరూప్, సేవా కార్యదర్శి సులక్షణ, సేవా సమితి సభ్యులు, సింగరేణి స్కూల్ టీచర్లు పాల్గొన్నారు.

## రిపోర్టర్‌ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ఇల్లందు టౌన్, మే 26, ప్రభాతవార్త:



ప్రజాజ్యోతి దినపత్రిక అర్బన్ ఇంచార్జ్ బత్తుల రాధాకృష్ణ తల్లి ఈనెల 12న మృతి చెందారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ వారి స్వగృహానికి వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, టిబిజికెఎస్ సెంట్రల్ నాయకుడు ఎస్. రంగనాథ్, మాజీ వార్డు కౌన్సిలర్ జెకె శ్రీనివాస్, నాయకులు నబి, జబ్బార్, దేరంగుల పోషం, ఘాజీ, కడకంచి వీరాస్వామి, గిన్నారపు రాజేష్, రామ్ లాల్, హరిప్రసాద్ యాదవ్, పూధురి లక్ష్మి నర్సయ్య, బజారు ఆంజనేయులు, సత్తాల హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు కోసం ఎమ్మెల్యేకు వినతి

ఇల్లందు, మే 26, ప్రభాతవార్త:



మండలంలోని మాణిక్యారం నుండి బోయి తండా మీదుగా ఇల్లెందుకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం గ్రామస్తులు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు వినతి పత్రం అందజేశారు. స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత ఆర్టీసీ అధికారులతో మాట్లాడి బస్సు సౌకర్యాన్ని త్వరితగతిన ఏర్పాటు చేసేలా చూడాలని కోరారు. తమ సమస్యకు వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. అంతకుముందు బస్ డిపో అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ, సీనియర్ నాయకులు మండల రాము, మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, నాయకులు ఉల్లింగ సతీష్, హరినాథ్ బాబు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఇల్లెందు వార్త

### ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## శెట్టిపల్లి గ్రామానికి బస్సు ఏర్పాటుపై హర్షం

ఇల్లెందు అర్బన్, మే 26, ప్రభాతవార్త:



సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అనుబంధ సంస్థ ప్రగతిశీల మహిళా సంఘంప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో పల్లెలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని దశలవారీగా ఆందోళన నిర్వహించడం జరిగిందన్నారు. మాస్ లైన్ అనుబంధ సంస్థ ఉద్యమ ఫలితంగా నేడు ఏజెన్సీలోకి ఆర్టీసీ సౌకర్యం కలిగిందని సోమవారం కొమరారంలో పార్టీ ముఖ్యుల జనరల్ బాడీ సమావేశం కోమారారంలో జరిగింది. ఈ జనరల్ బాడీ లో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి నాయిని రాజు. పార్టీ జిల్లా నాయకులు బుర్ర వెంకన్న పాల్గొని మాట్లాడుతూ గుండాల మండలంలోని ఇసిరి వేయబడ్డ శెట్టిపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్సు వెళ్లడంతోటి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు ధర్మపురం .ధర్మారం తండా. మాదారం చీమలపాడు . రాఘుబోయిన గూడెం .ఎల్లన్న నగర్.ఇంకా తదితర గ్రామాలకు పల్లె వెలుగు బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని వారి ఈ సందర్భంగా డిమాండ్ చేశారు లేని పక్షంలో మరల ఉద్యమానికి పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పివో డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు ఎదలపల్లి సావిత్రి, మండల సహాయ కార్యదర్శి బిచ్చ, బుర్ర రాఘవులు అజయ్ దేవ కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

ఇల్లెందు అర్బన్, మే 26, ప్రభాతవార్త:



తెలంగాణ మలి దశ ఉద్యమంలో పనిచేసిన ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని తొమ్మిదో వార్డుకు చెందిన ఎస్.కె మహబూబ్ కొద్ది రోజుల క్రితం గుండెపోటు తో మరణించగా ఆ విషయాన్ని తెలుసుకున్న ఇల్లందు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి హరిప్రియ నాయక్ ఎస్.కె మహబూబ్ గారి కుటుంబాన్ని పరామర్శించి వారి సతీమణికి 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ టీబీజీకే ఎస్ సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షుడు ఎస్ రంగనాథ్ 11వార్డు మాజీ కౌన్సిలర్ జె కె శ్రీను,తెలంగాణ ఉద్యమ నాయకులు ఎర్రబెల్లి కృష్ణయ్య, బీఆర్ఎస్ పార్టీ ఇల్లందు మండల ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర్ భావ సింగ్ నాయక్,ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షుడు అబ్దుల్ నబీ, మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, గిన్నారపు రాజేష్, సత్తాలహరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, కడగంచి వీరస్వామి, ఎస్.కె చాంద్ పాషా, లలిత్ కుమార్ పాసి, సుందరగిరి శ్రీను,రామ్ లాల్ పాసి, నాగపురి కన్నయ్య, కొండు రవికాంత్, బజారు సత్యనారాయణ, నెమలి నిఖిల్,ఇల్లందు మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్.కె ఘాజీ, ఇల్లందు పట్టణ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి నెమలి ధనలక్ష్మి, ఇల్లందు పట్టణ మహిళా ఉపాధ్యక్షురాలు కడగండ్ల నారాయణమ్మ, ఇల్లందు మండలం ఉపాధ్యక్షుడు దేరంగుల పోషం, ఇల్లందు మండలం నాయకులు పొందూరి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ సభను వ్యతిరేకించిన భూ నిర్వాసితులు



**దమ్మపేట మే 26 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని జగ్గారం గ్రామంలో ఏర్పాటు చేసిన భూసేకరణ గ్రామ సభను భూ నిర్వాసిత రైతులు వ్యతిరేకించారు. గ్రామసభలో అధికారులు హాజరై ప్రభుత్వం మీ నుండి 43 ఎకరాలు సాగు నీటి పంట కాలువల కోసం భూమిని సేకరించనున్నట్లు సభలో తెలిపారు. దీంతో గిరిజన నాయకులు, భూ నిర్వాసితులు అయిన కారం శ్రీరాములు, కట్ట ఏర్రప్ప, కుర్సం చిన్నరాజు, ఊకే వెంకటేష్, కల్లూరి రాజేష్, మడకం బోడప్ప, మాడివి బాలరాజు, కూరం రాజులు, మీడియం రాములు, జడ్డి లక్ష్మి, వగ్గెల దుర్గారావు, కారం నాగేష్, కొండ్రు బసవయ్య అనువారు అధికారులను పలు అంశాలపై ప్రశ్నించారు. గిరిజనుల పక్షాన 2019 సంవత్సరంలో సీతారామ ప్రాజెక్ట్ పేరుతో జగ్గారం రెవిన్యూలో 103:07 విస్తీర్ణం భూమిని సేకరించి మా పట్టాదారు పాస్ పుస్తకాలు నుండి సీతారాం ప్రాజెక్ట్ పేరుతో నీటి తీరవాయి అని తీసుకొని రికార్డులు తొలగించినారని తెలిపారు. వాటి నిమిత్తం నేటి వరకు కూడా ఎకరానికి రూ.8 లక్షలు ఇస్తానన్న అధికారులు మా భూములను తీసుకొని మాకిచ్చే సొమ్మును కూడా నేటి వరకు ఇవ్వకుండా మరిచి పోయారని వారు అధికారులను ప్రశ్నించారు. అంతే కాకుండా ఇదే సీతారాం ప్రాజెక్ట్ జూలూరుపాడు రెవెన్యూలో రూ.24 లక్షలు రూపాయలు ఒక ఎకరానికి అన్నింటితో కలిపి ఇచ్చిన సమాచారం మా వద్ద ఉందని తెలిపారు. ఆ విధంగానే మాకు గిరిజన రైతులకి ఇచ్చిన తర్వాతే పంట కాలువల గురించి మాట్లాడదామని అంతవరకు మాట్లాడే పనేలేదని నిర్వాసితులు తేల్చిచెప్పారు. ఆర్థిక పరిస్థితి బాగుండే వ్యవసాయం చేయాలా లేక లాభాలు లేని వరి సాగు చేయాలా మీరే చెప్పండి అని ఎదురు ప్రశ్నించారు. మేము సీతారాం ప్రాజెక్టుకి వ్యతిరేకం కానే కాదు అని మా చెరువులు నింపుకొని భూగర్భ జలాలు పెంచుకోవడానికి కోసం సీతారాం ప్రాజెక్ట్ భవిష్యత్ తరాలకి అవసరమే అని కూడా ఈ సందర్భంగా రైతులు గుర్తు చేసుకున్నారు. ఈ విషయాలను పై అధికారులకు, ప్రభుత్వానికి తెలియజేసి మా సమస్య పరిష్కరించాలని గ్రామ సభకు వచ్చిన అధికారులను కోరారు. ఈ గ్రామసభలో సీతారాం ప్రాజెక్టు ఎస్డిసి సబ్ కలెక్టర్ కార్తిక్, ఇరిగేషన్ డిఈ, ఏఈ, జెఈలు, రెవిన్యూ అధికారి వీరస్వామి, జగ్గారం సెక్రెటరీ వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29న ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణ

**దమ్మపేట, మే 26 ప్రభాతవార్త:**

ఈనెల 29న మండల కేంద్రం దమ్మపేటలోని పాదీఖానా పక్కన దివంగత మాజీ ముఖ్యమంత్రి, నటసార్వభౌముడు నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ సాయంత్రం 5.30కి జరుగుతుందని మండల తెలుగుదేశం పార్టీ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ విగ్రహావిష్కరణకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం పార్లమెంట్ టిడిపి కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం, కూరపాటి వెంకటేశ్వర్లు, ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు గన్నెన వీరాంజనేయులు తదితరులు హాజరౌతారని కావున ఎన్‌టిఆర్ అభిమానులు ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## జిల్లా కలెక్టర్‌కు రామన్నగూడెం వాసుల వినతి

**అశ్వారావుపేట రూరల్, మే 26 ప్రభాతవార్త:**



మండల పరిధిలోని రామన్నగూడెం గ్రామ పంచాయతీ వాసులు సోమవారం జిల్లా కలెక్టర్‌ను కలుసుకొని పలు సమస్యలపై వినతిపత్రాలను అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ అశ్వారావుపేట మండలంలోని వెంకమ్మ చెరువు వరద కాలువకు సేకరించిన భూమికి సంబంధించిన ఆదివాసీ రైతులకు భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని, 17 సంవత్సరాలుగా వ్యవసాయం చేయలేదు కాబట్టి ఏడాదికి రూ.40వేల చొప్పున మంజూరి చేయాలని, వరద కాలువకు సంబంధించిన భూములను రీసర్వే చేయాలని కోరారు. పంచాయతీలో అర్హత గల ప్రతీ ఒక్కరికి మొదటి విడతలోనే ఇందిరమ్మ ఇల్లును మంజూరి చేయాలని, కొత్తపట్టాదారు పాస్‌పుస్తకాలు మంజూరి కాని వారికి డిజిటల్ పట్టాదరు పాస్‌పుస్తకాలను మంజూరి చేయాలని వినతిలో కోరారు.

## పార్టీ నిర్మాణానికి ప్రతీ సభ్యుడు కృషి చేయాలి

**అశ్వారావుపేట రూరల్, మే 26 ప్రభాతవార్త:**




పట్టణ కౌన్సిల్‌లో ఉన్న ప్రతీ ఒక్కసభ్యుడు పార్టీ నిర్మాణానికి కృషిచేయాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీమ్ పేర్కొన్నారు. సోమవారం పట్టణ కౌన్సిల్ మొదటి సమావేశం టౌన్ సెక్రటరీ నూకవరపు విజయ్ కాంత్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న సలీం మాట్లాడుతూ పట్టణ కౌన్సిల్లో ఉన్న ప్రతి ఒక్క సభ్యుడు పార్టీ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. వివిధ శాఖలలో ఉన్న శాఖా కార్యదర్శులు వారి శాఖలలో పార్టీ సభ్యత్వాన్ని పెంచే విధంగా పని చేయాలని అదేవిధంగా ప్రజలతో మమేకమై పనిచేస్తూ వారి శాఖలలో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని, పరిష్కారం కానిపక్షంలో సిపిఐ పట్టణ కమిటీ దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. వచ్చే పంచాయతీ, మునిసిపల్ ఎలక్షన్స్ లో మన అభ్యర్థులను గెలిపించుకునే దిశగా మన అడుగులు ఉండాలని ఆయన అన్నారు. మునిసిపాలిటీ పంచాయితీ ఎలక్షన్స్ సమీపిస్తున్న తరుణంలో ప్రతి కార్యకర్త, కౌన్సిల్ సభ్యుడు బాధ్యతగా పనిచేసి ఎన్నికలకు సమాయత్తం కావాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గన్నిన రామకృష్ణ, ఏఐటియుసి మండల కార్యదర్శి పటాన్ జలాల్, జోగిరాజు, సయ్యద్ జాకీర్, జక్కం బలరాం, చీపుర్ల సత్యవతి, గద్దా సూర్య కుమారి, షేక్ రసూల్‌బీ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట వార్త

## అంత్యక్రియలకు చేయూత

**దమ్మపేట రూరల్, మే 25 ప్రభాతవార్త :**

దమ్మపేట అర్బన్ కాలనీకి చెందిన కంచర్ల ప్రసాద్ అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన ప్రసాద్ అంత్యక్రియలను గవతం బుద్ధ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం అంత్యక్రియలు కావలసిన కట్టెలు, అంతిమయాత్ర వాహనం, దహన సంస్కారానికి సామాగ్రి అందజేసి దగ్గరుండి మృతిని అంత్యక్రియలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గవతం సేవా సభ్యులు రొయ్యల కుమార్, పాలడుగుల అబ్బులు, షేక్ అజీమ్, జాను, గణేష్ ,ఇస్మాయిల్, తందూరి ప్రసాద్, పుత్తూరు సురేష్, పానుగంటి వెంకన్న, రామకృష్ణ ,వెంకటేశ్వరరావు, పొదిలి వెంకన్న ,వీరంకి రాంపండు పాల్గొన్నారు. ఇటువంటి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గవతం సేవా సభ్యులను పలువురు అభినందించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

**దమ్మపేట రూరల్, మే 25 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని స్థానిక వాసవి భవన్లో సోమవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం, వాసవి క్లబ్ గ్రేటర్ వారి ఆధ్వర్యంలో శరత్ మాక్స్ విజన్ ఖమ్మం కంటి వైద్య శిబిరం సంయుక్తంగా నిర్వహించారు. ఉచిత కంటి వైద్య శిబిరానికి హాజరైన 82 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు.14 మందికి కళ్లజోళ్లు, ముగ్గురుకు ధర్మాసం, 17 మందికి కంటి ఆపరేషన్ అవుతాయని వైద్య పరీక్షల అనంతరం వైద్యులు విక్రమ్ సింగ్, ప్రతాప్, శ్రీకాంత్ తెలిపారు. ఏడుగురుకు ఉచితంగా కంటి ఆపరేషన్ నిర్వహిస్తామని ఆపరేషన్ చేయించుకునే వారికి ఉచితంగా రవాణా కల్పిస్తామని హాస్పిటల్ వర్గాలు తెలిపాయి. కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రావెల్లి అజయ్ కుమార్, సూర్యనారాయణ, సాంబయ్య, అంజయ్య, వాసవి క్లబ్ సభ్యులు మండవల్లి సురేష్ ,ప్రదీప్, వినోద్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఫిజియోథెరపీ

**అశ్వారావుపేట రూరల్, మే 26 ప్రభాతవార్త:**



ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు సోమవారం ఫిజియోథెరపీ శిబిరం నిర్వహించారు. స్థానిక భవిత కార్యాలయంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ టి కుమారి ఆధ్వర్యంలో మండలంలోని పలు పాఠశాలల ఆవాస ప్రాంతాల నుండి వచ్చిన చిన్నారులకు ఫిజియోథెరపీ నిర్వహించి సాధన చేపించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ శిబిరంలో నేర్చుకున్న వాటిని ఇంటివద్ద సాధన చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన ఎఐయుకెఎస్ జిల్లా మహాసభలు

### - జిల్లా నూతన అధ్యక్ష కార్యదర్శులుగా బుర్ర వెంకన్న, అమర్లపుడి రాము

**దమ్మపేట మే 26 ప్రభాతవార్త:**




అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రథమ మహాసభలు సోమవారం ముగిసాయి. ఈ సభ 24 మందితో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సంఘం గౌరవ అధ్యక్షులుగా కంగాల కల్లయ్య, అధ్యక్షులుగా బుర్ర వెంకన్న, ఉపాధ్యక్షుడిగా కల్లూరి కిషోర్ ప్రధాన కార్యదర్శిగా అమర్లపూడి రాము, సహాయ కార్యదర్శిగా భానోత్ ధర్మ కోశాధికారిగా మాచర్ల సత్యంలతో పాటు మరో19 మందిని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగిందని అ ఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ ప్రకటించారు. ఈ సందర్భంగాలి జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము మాట్లాడుతూ జిల్లాలో రైతుల సాగు భూములకు సాగు నీరు అందించాలని, పెండిరగ్ లో ఉన్న ప్రాజెక్టు లను వెంటనే పూర్తి చేయాలని, సీతారామ ప్రాజెక్టు పాత డిజైన్ ప్రకారం పూర్తి చేసి సాగునీరు అందించాలని, కేంద్ర ప్రభుత్వం రైతులు పండిరచిన పంటలకు ఎం ఎస్ పి గ్యారెంటీ చట్టం తీసుకురావాలని, స్వామినాథన్ కమిషన్ సిఫారసు అమలు చేయాలని అన్నారు. పామాయిల్ రైతుల సమస్యలు పరిష్కరించాలని మొక్కల పంపకంలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని, ప్రాజెక్టుల కింద భూములు కోల్పోతున్న రైతులకు జీవో 2013 ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని మహాసభలలో తీర్మానం చేయడం జరిగిందని వారు తెలిపారు.

# జీలుగు విత్తనాలను పంపిణీ చేసిన వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్

**వైరా,మే26,ప్రభాతవార్త:**

వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రైతులకు సేంద్రీయ ఎరువుల్లో భాగంగా జీలుగు విత్తనాలను రైతులకు ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేంద్రీయ ఎరువులను అందరూ వాడుకోవాలని భూమిని సారవతం చేస్తాయని అన్నారు. జీలుగు విత్తనాల వలన ఎక్కువ దిగుబడి పెరుగుతుందని ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, మాజీ మున్సిపాల్ చైర్మన్ జైపాల్, వైరా మండల కాంగ్రేస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సి రెడినడ, పట్టణ కాంగ్రేస్ అధ్యక్షుడు ఏదునూరు సీతారాములు, కాంగ్రేస్ పార్టీ నాయకులు దొడ్డా పుల్లయ్య, కట్ల సంతోష్, కొప్పురావూరి శబరినాథ్, ఫణితి శ్రీను, శీలం చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## వైరా ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన సిపిఐ నాయకులు

**వైరా,మే26,ప్రభాతవార్త:**

వైరా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పి.రామారావును సోమవారం సిపిఐ మండల కార్యదర్శి యామాల గోపాలరావు ఆధ్వర్యంలో సిపిఐ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్సైతో మాట్లాడుతూ రాజకీయ కులాలకు అతీతంగా అందరికి సేవలందించాలని, ట్రాఫిక్ అంతరాయం గురించి, ఫ్లెక్సీలు గురించి ప్రజలు ఇబ్బందులు పడే సమస్యల గురించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి రాఘవరావు, అశోక్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సాకేత్ కృష్ణ హాస్పిటల్‌లో వెరికోస్ వెయిన్స్ వైద్యశిబిరం

**వైరా,మే26,ప్రభాతవార్త:**

వైరాలోని తల్లాడ రోడ్డులో ఉన్న సాకేత్ కృష్ణ హాస్పిటల్‌లో జూన్1న వెరికోస్ వెయిన్స్ ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉబ్బిన నరాలతో బాధపడుతున్న వారు ఈ ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సాకేత్ కృష్ణ హాస్పిటల్ డాక్టర్ సతీష్‌కుమార్ తెలిపారు. జూన్1న ఆదివారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు ఈ ఉచిత వైద్యశిబిరం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రజలు ఈ యొక్క ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.





# కానిస్టేబుల్ బాలాజీను సన్మానించిన గోపాలపేట నాయకులు

**తల్లాడ, మే 26, ప్రభాతవార్త**

తల్డాల పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించి బదిలీపై వెళ్ళిన పోలీస్ కానిస్టేబుల్ బానోతు బాలాజీని సోమవారం గోపాలపేట నాయకులు సన్మానించారు. గోపాలపేట మాజీ సర్పంచ్, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు నల్లమోతు మోహన్‌రావు, టిడిపి తల్లాడ మండల అధ్యక్షులు కూచిపూడి వెంకటేశ్వరరావు శాలువాలు, పూలమాలలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఎస్సై కొండలరావు, అన్నారుగూడెం సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవిందు సురేష్ తదితరులున్నారు.



## పచ్చిరొట్ట ఎరువులతో అధిక దిగుబడులు

- 50 శాతం రాయితీపై రైతులకు విత్తనాలు రైతులు
- వ్యవసాయ శాఖ సూచనలు తప్పనిసరిగా పాటించాలి
- ఎమ్మెల్యే కోరం కనకయ్య

**కామేపల్లి, మే 26 ప్రభాతవార్త:**



అన్నదాత ల అభివృద్ధి,సంక్షేమం కోసం ప్రజా పాల న ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి,కామేప ల్లి సొసైటీ అధ్యక్షులు పుచ్చకాయల వీర భద్రం,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బా బు యాదవ్, ఏవో బి.తారా దేవి అన్నారు. సోమవారం



కామేపల్లి సొసైటీ కార్యాల యంలో రైతులకు సబ్సిడీపై పచ్చిరొట్ట విత్త నాలు పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ సూచనలు, సలహాలు పాటించాలని కోరా రు.రైతులు ప్రతి ఏడాది పంట మార్పిడి విధానం పాటిస్తే అధిక దిగుబడులు వ స్తాయని తెలిపారు.విత్త నాలను వ్యవసా య శాఖ అధికారుల సూచన మేరకు ఎంపీక చేసుకోవాలని సూచించారు.ఈ కా ర్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్, సొసైటీ ఉపాధ్య క్షులు గుజ్జర్లపూడి రాంబాబు, సొసైటీ డైరెక్టర్లు, సీఈవో గాదె నాగయ్య, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మాలోత్ బావ్ సింగ్, గుగులోత్ గబ్రు నాయక్, ఏఈవోలు బి.శ్రీ కన్య,బి.జగదీ శ్వర్, రైతులు, మండల కాంగ్రెస్ అధ్యక్షు లు గింజల నరసింహారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ డిఎస్, మాజీ ఎంపీటీ సీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, రామ్ రెడ్డి జగన్నాథ రెడ్డి తదితరులు పాల్గొన్నా రు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

## యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

**తల్లాడ, మే 26, ప్రభాతవార్త**



భారత ప్రజాతంత్ర యువజన సమైక్య ఖమ్మం జిల్లా కమిటి ఆధ్వర్యంలో యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సత్తెనపల్లి నరేష్ పిలుపునిచ్చారు. సోమవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి, మద్యం, గుట్కా, ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్, మాదక ద్రవ్యాలను నిషేదించాలని, యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలని, జిల్లాలో మినీ పరిశ్రమల ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగవకాశాలు కల్పించాలని, యువతీ యువకులకు ఎటువంటి షరతులు లేకుండా యువ వికాస్ లోన్స్ ఇచ్చి ఉపాధి కల్పించాలని డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ నెల 1వ తేదీన తల్లాడ మండలంలోకి వస్తున్న యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయాలని, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## శోభారాణికి నివాళులు

**తల్లాడ, మే 26, ప్రభాతవార్త**

ఆంధ్రప్రభ సీనియర్ జర్నలిస్ట్ దాసరి శ్రీనివాసరావు సతీమణి శోభారాణి (47) ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న వివిధ పార్టీల నాయకులు, జర్నలిస్టులు, వ్యాపారవేత్తలు సోమవారం మండల పరిధిలోని మల్లవరం గ్రామంలోని నివాసం వద్ద శోభారాణి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

### వైరా జర్నలిస్టుల నివాళి...

వైరా సీనియర్ జర్నలిస్టులు పారుపల్లి కృష్ణారావు, మేడా సూర్యప్రసాద్, తాండ్ర రమేష్, కొత్తా వెంకటేశ్వరరావు, ఏపూరి రాజారావు, సూతకాని ప్రేమ్‌చంద్, పులి కృష్ణార్జున్‌రావు, ఎక్కిరాల శ్రీనివాసరావు, అక్కిశెట్టి రవితేజ, గొల్ల మందల విజయ్ తదితరులు నివాళులర్పించారు.

### తల్లాడ జర్నలిస్టుల నివాళి...

తల్లాడ సీనియర్ జర్నలిస్టులు ఎండి. బహుదూర్, గుడిపల్లి నారాయణ, దుగ్గిదేవర అజయ్‌కుమార్, ఎండి. ముస్తఫా, గొడ్ల బాబురావు, దేవబత్తిని సీతారాములు, మోదుగు జయరాజ్, షేక్ మెహరాజ్, దేవబత్తిని సీతారాములు, మోదుగు జయరాజ్, షేక్ మెహరాజ్, నారపోగు ప్రసాద్, సురేష్, జి. నరసింహారావు, ప్రేమ్‌కుమార్, ఇశ్రాయేలు, జి. శ్రీనివాసరావు, చలపతి గౌడ్ తదితరులు నివాళులర్పించారు.

### తల్లాడ నాయకుల సంతాపం..

కాంగ్రెస్ మండల అధ్యక్షులు కాపా సుధాకర్, దుండేటి వీరారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, ఆపతి రామారావు, డి. వెంకటలాల్, కటికి కిరణ్‌కుమార్, కొమ్మినేని వెంకటేశ్వర్లు (కెవి), దిరిశాల నరసింహారావు, టిపిటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి దాలంశెట్టి శ్రీనివాసరావు, దగ్గుల రఘుపతిరెడ్డి, అయినాల రామలింగేశ్వరరావు, షేక్ లాల్‌మియా, డి. శ్రీనివాసరావు తదితరులు నివాళులర్పించారు. అలాగే మండలానికి చెందిన వ్యాపారవేత్తలు, రాజకయా ప్రముఖులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు తదితరులు నివాళులర్పించారు.



# భూ నిర్వాసితులకు25లక్షల చెక్కులు అందించిన ఎమ్మెల్యే...

## - రేజర్ల కొత్తూరు భూ నిర్వాసితులకు నెరవేరిన కోరిక...

**సత్తుపల్లి మే 26 ప్రభాతవార్త :**

గత 15 సంవత్సరాల క్రితం పాత ఎన్టీఆర్ కాలవ నిర్మాణంలో, సింగరేణిలో భూములు కోల్పోయిన నిర్వాసితులైన సన్నాసిన్నకారు రైతులు నష్టపరిహారం కోసం తిరిగి తిరిగి చివరకు ఆశలు వదులుకున్న నిర్వాసితులకు ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానందల కృషి ఫలితంగా పాతిక లక్షల రూపాయలు మంజూరు చేయించి సోమవారం బాధితులకు చెక్కులులను అందించారు. మండల పరిధిలోని రేజర్ల గ్రామానికి చెందిన 18 మంది కొత్తూరు గ్రామానికి చెందిన పదిమంది సన్నా చిన్న కారు రైతులకు చెందిన భూములు ఆనాడు కోల్పోవడంతో గతంలో ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగి తిరిగి ఫలితం లేకపోయేటప్పటికి ఆశలు వదులుకొని గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి దృష్టికి బాధితులు జరిగిన అన్యాయాన్ని తీసుకెళ్లగా పట్టు వదలని విక్రమార్కుడు లాగా సుబ్బారెడ్డి బాధితుల ఫైల్ను సంకన పెట్టుకొని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ల వెంటపడి భూములు కోల్పోయిన అంతా సన్నా చిన్న కారు రైతులు కావడంతో వారికి న్యాయం జరిగేలాగా సుబ్బారెడ్డి చేసిన కృషి ఫలితంగా సింగరేణి ద్వారా పాతిక లక్షల రూపాయలు మంజూరు చేయించారు. అట్టి డబ్బులను సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో



ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద చేతుల మీదగా లబ్ధిదారులకు చెక్కులు రూపేనా అందించడం జరిగింది. ఎంతో కాలం నాటి ఈ భూములు కోల్పోయిన నిర్వాసితులు ఆశలు వదులుకొని ఉన్న ఈ రైతాంగానికి నష్టపరిహారం డబ్బులు మంజూరు చేయించి ఇచ్చినందుకు రేజర్ల కొత్తూరు గ్రామానికి చెందిన రైతులు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, గ్రామానికి చెందిన భీమిరెడ్డి సుబ్బారెడ్డి లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రముఖులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి మాజీ సర్పంచ్ జక్కుల ప్రభాకర్ నరేందర్ రెడ్డి మోహన్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హాస్పిటల్స్‌ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే...

## - నర్సింగ్ కళాశాలను త్వరగా పూర్తి చేయండి....

**సత్తుపల్లి మే 26 ప్రభాతవార్త :**






సత్తుపల్లి పట్టణంలోని నూతనంగా నిర్మించిన వంద పడకల హాస్పటల్ సమీపంలో కొత్తగా నిర్మిస్తున్న నర్సి ంగ్ కాలేజీ నిర్మాణ పనులను, ప్రభుత్వ ఆసుపత్రిలోని మాతా శిశు వార్డును అంబేద్కర్ భవన నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లోని, మాత శిశు వార్డులోని పరిసరాలు పరిశుభ్రత, రోగులు అందుతున్న వైద్యం గురించి స్వయంగా ఎమ్మెల్యే పరిశీలించి రోగుల్ని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మాతా శిశు వార్డులో తల్లి బిడ్డల ఆరోగ్యం గురించి పరిశీలించి ఒక డాక్టర్ గా స్వయంగా ఆరోగ్య సలహాలు గురించి రోగులకు ఎమ్మెల్యే డాక్టర్ మట్ట వివరించటం జరిగింది. వంద పడకల హాస్పిటల్ సమీపంలో దాదాపు 22 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న నర్సి ంగ్ కాలేజీ విషయంలో క్వాలిటీగా పనులు చేస్తూ త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్కు వివరించారు. అదేవిధంగా సమీపంలోని నూతనంగా నిర్మిస్తున్న అంబేద్కర్ భవన నిర్మాణం విషయంలో త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్కు సూచించారు. అనంతరం ఏరియా ఆస్పత్రిలోని సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లునుకలుసుకొని ఎమ్మెల్యే ఆస్పటల్ విషయాలు గురించి చర్చించారు. ప్రస్తుతం హాస్పిటల్లో డాక్టర్లు కొరత మరియు సిబ్బంది కొరత ఉందని 30 మంది డాక్టర్ల గాను కేవలం ఎనిమిది మంది డాక్టర్లు మాత్రం ఉన్నారని ఇంకా 22 మంది డాక్టర్ల అవసరమని వెంటనే వారిని నియమించాలని సూపర్డెంట్ వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేకి దృష్టికి తీసుకొచ్చారు. ఖాళీలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేపిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి హామీ ఇచ్చారు. ఆమె వెంట డాక్టర్ వసుమతి దేవి ఎస్సై కవిత హాస్పిటల్ సిబ్బంది పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నారావు పింగళి సామేలు ఎండి కమల్ పాషా తదితరులు ఉన్నారు.

# బుట్టదాఖలైన ప్రజాపాలనలోని రేషన్ కార్డుల దరఖాస్తులు

**పెనుబల్లి, మే 26, ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రారంభించిన ప్రజాపాలన కార్యక్రమంలో ప్రజలను తమకు అవసరమైన, అర్హతలున్నా అన్ని స్కీంలకు దరఖాస్తు చేసుకోవడానికి పెట్టిన ప్రజాపాలనలోని రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులు బుట్టదాఖలయ్యాయి. ప్రజాపాలనలోని ప్రభుత్వ యంత్రాంగాన్ని నమ్మజాలక తిరిగి తిరిగి ఆన్‌లైన్‌లో కూడా రేషన్‌కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే రేషన్ కార్డులు మంజూరయ్యాయి తప్పా ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వారికి రేషన్ కార్డులు మంజూరు కావడం లేదు. ఈ విషయం తెలియని ఎంతో మంది అమాయక ప్రజలు కొత్త రేషన్ కార్డులు ఈ నెలలో వస్తాయి.. వచ్చే నెలలో వస్తాయనే ఆశతో రేషన్ షాప్‌ల చుట్టూ ప్రదక్షిణం చేస్తున్నారు. ఎంతో మంది తమకు రేషన్ కార్డులు వస్తాయని ఆశపడ్డ నిరుపేద కుటుంబాలకు నిరాశే మిగిలింది. ఇప్పటికే ఉన్న రేషన్ కార్డులో పిల్లలను చేర్చడానికి అదే విధంగా కొత్తగా పెళ్ళైన వారు కుటుంబ సభ్యులను చేర్చడానికి దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులు కూడా బుట్టదాఖలయ్యాయి. వారు కూడా తిరిగి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే తప్ప రేషన్ కార్డులు రావడం లేదు. ఈ మాత్రం దానికి ఎంతో ఆర్భాటంగా దరఖాస్తులు స్వీకరించడం ఎందుకని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా ప్రజాపాలనలో ఇచ్చిన ప్రతి దరఖాస్తుదారునికి రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# ఏరియాలో మహిళలకు ఆటల పోటీలు

**రుద్రంపూర్, మే 26 - ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భముగా జనరల్ మేనేజర్ కొత్తగూడెం ఏరియా ఎం. షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియాలోని మహిళలకు మూడు రోజుల పాటు ఆటల పోటీలు నిర్వహించబడును. అందులో భాగంగా ఈరోజు సోమవారం గౌతంపూర్, తిలక్ నగర్ సేవ మహిళలకు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిజిఎం (పర్సనల్), బి. శివ కేశవ రావు గారు హాజరై ఈ ఆటల పోటీలను ప్రారంభించడం జరిగింది ఈ పోటీలలో గెలుపొందిన మహిళలకు జూన్ 2వ తేదీన రుద్రంపూర్ ప్రగతి వనం నందు సాయంత్రం నిర్వహించబడే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో బహుమతులు ప్రధానం చేయబడునని ఈ సందర్భంగా డిజిఎం (పర్సనల్), బి. శివకేశవరావు తెలపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) గారితో పాటు సీనియర్ పి.ఓ. మజ్జి మురళీ, సేవకోఆర్డినేటర్ సి.హెచ్. సాగర్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ జె. రాంబాబు, స్పోర్ట్స్ మెంబర్స్ కె.శ్రీనివాస్ రెడ్డి మరియు సేవ సెక్రెటరీ వై. అనిత మరియు సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.




# నీలాద్రీశ్వర ఆలయ హుండీ ఆదాయం రూ.1.60 లక్షలు



**పెనుబల్లి, మే 26, ప్రభాతవార్త :**

నీలాద్రీశ్వర ఆలయ హుండీ కానుకలను సోమవారం లెక్కించారు. పెనుబల్లి మండలం నీలాద్రిలో కొలువై యున్న నీలాద్రీశ్వరుని ఆలయంలో ఫిబ్రవరి 27నుండి మే 26 తేదీ వరకు భక్తులు సమర్పించిన కానుకలు, ముడుపులను సోమవారం లెక్కించి 1,60, 263 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఈవో రజని కుమారి ప్రకటించారు. సోమవారం సందర్భంగా నీలాద్రీశ్వరునికి ప్రత్యేక అభిషేకాలు పూజలు నిర్వహించారు. సత్తుపల్లి కి చెందిన మరీదు ప్రసాద్ 10,116 రూపాయలు విరాళంగా స్వామి వారికి సమర్పించారు. ఈ కార్యక్రమంలో నీలాదీశ్వర ఆలయ కమిటీ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, పర్యవేక్షకులు ఈవో ఈ ఎల్వి వెంకట్రావు, నీలాద్రి ఈవో ఎన్. రజనీకుమారి, కొత్తగూడెం గణేష్ సేవా సమితి, అర్చకుడు ఉప్పల ఆదిత్య శర్మ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం అమలు చేయండి: నంబూరి



**కల్లూరు, మే 26, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాసం వంటి పథకాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, అందునా అనర్హులకు మాత్రమే ఇస్తూ అర్హులకు మొండి చేయి చూపుతున్నారని నియోజకవర్గ వ్యాప్తంగా మంజూరైన 3500 ఇందిరమ్మ ఇండ్లను అర్హులకు మాత్రమే అందజేయాలని కల్లూరు ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓని కలుసుకొని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఈవీ రమేష్ లు మాట్లాడుతూ అర్హులకు కాకుండా అర్హులకు అందించిన ఎడల లబ్ది చేకూరని అర్హులతో కలిసి నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. = ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ణి వీరంరాజు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు లు జొన్నలగడ్డ నరేష్, కల్లూరు మండల అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ, సాలి శివకృష్ణ, చల్లానాగులు, బొర్రా నరసింహారావు, పర్సా రాంబాబు, చాలా అప్పారావు, పానుగంటి కృష్ణయ్య, మండవ వెంకట రామిరెడ్డి, రంగు రవి, పెరిక కిరణ్, కురివెళ్ల కృష్ణమాచారి, వంగల శ్రీను, దొడ్డపునేని వెంకటేశ్వరరావు, పోటు వీరభద్రం, తుమ్మలపూడి పుల్లారావు, కోటా సుధాకర్, పసుపులేటి సుబ్బారావు, ఆనంగి నరసింహారావు ,రాయల రమేష్, జర్పుల నాగులు, మండల ప్రధాన కార్యదర్శి గుండపునేని అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-ఏఎంసి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడి**

**-పేదలకు ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు పంపిణీ**

**-వివిధ రాజకీయ పార్టీల నుంచి పలువురు కాంగ్రెస్‌లో చేరిక**

నేలకొండపల్లి, మే 26 ప్రభాతవార్తః





పేద ప్రజల సంక్షేమమే రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వెల్లడించారు. అర్హులైన నిరుపేదలు అందరికి ఇందిరమ్మ ఇళ్ళను ప్రభుత్వం మంజూర్ చేస్తున్నదని ఆయన చెప్పారు. రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధేశాలతో సోమవారం మూటాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలను ఆయన పంపిణీ చేసారు. ఈ సందర్బంగా వెన్నపూసల సీతారాములు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని ఆయన చెప్పారు. పేదలు అందరికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తున్నట్లు ఆయన చెప్పారు. ఎన్నో ఏళ్ళుగా సొంత ఇంటి కోసం ఎదురు చూస్తున్న పేదల కలను కాంగ్రేస్ ప్రభుత్వం సాకారం చేసిందని ఆయన చెప్పారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాటలకే పరిమితమైంది తప్ప చేసింది శూన్యమని ఆయన విమర్శించారు. మొదటి విడతలో ఇంటి స్దలం ఉన్న వారికే ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలనే ఉద్దేశ్యంతో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఆయన తెలిపారు. ఈ సందర్బంగా వివిధ రాజకీయ పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికి స్దానిక వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు కాంగ్రేస్ కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల కాంగ్రేస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, గుడిమెట్ల మధు, బొలినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలాయపాలెం ఎస్సైపై ఎస్సీ, ఎస్టీ కమిషన్‌లో ఫిర్యాదు..!

**- దళిత యువకుడు సందీప్‌ను కొట్టి, మానసికంగా వేధించారని ఆరోపణలు...**

**- వేధింపులు తాళలేక గడ్డిమందు తాగి ఆతహత్యయత్నానికి పాల్పడిన సందీప్**

**- ఎస్సైపై కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆగ్రహం.!**

**- విచారణకు ఆదేశిస్తూ సిపి సునీల్ దత్‌కి లేఖ**

తిరుమలాయపాలెం, మే 26 (ప్రభాతవార్త) :



దళిత యువకుడి ఆత్మహత్యయత్నానికి కారణమనే ఆరోపణలతో ఎస్సై పై చర్యలు తీసుకోవాలని ఎస్సీ,ఎస్టీ కమిషన్ లో బాధితుడి తండ్రి ఫిర్యాదు చేశారు. తిరుమలాయపాలెం మండలంలోని ఎర్రగడ్డ గ్రామంలో నల్లమల్ల నిరన్ కుమార్ ఇంట్లో మే మూడో తారీఖున చోరీ జరిగింది. ఈ చోరిలో భాగస్వామ్యమైన బెల్లం అభిలాష్ అనే వ్యక్తిని కేసులో తప్పించే క్రమంలో ఎస్సై కూచిపూడి జగదీష్ విచారణ పేరుతో తన కుమారుడు దారమళ్ళ సందీప్ ను పోలీస్ స్టేషన్ కి పిలిపించి కొట్టి, మానసికంగా వేధించడంతో వేధింపులు తాళలేక శీతల పానీయంలో గడ్డిమందు కలుపుకుని సేవించి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడని తండ్రి తిరుపయ్య ఆరోపించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న సందీప్ కి న్యాయం చేయాలని, ఆత్మహత్య యత్నానికి కారణమైన ఎస్సై జగదీష్ పై, చొరికి ప్రోత్సహించిన బెల్లం అభిలాష్ పై ఎస్సీ,ఎస్టీ కేసు నమోదు చేయడంతో పాటుగా అభిలాష్, ఎస్సై వ్యక్తిగత చరవాణి కాల్ డేటాను వెలికితీసి, సర్వీస్ నుండి తొలగించి, విచారణకు ఉన్నతాధికారిని నియమించాలని కోరుతూ ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకి సోమవారం ఫిర్యాదును అందజేశారు. తక్షణమే స్పందించిన చైర్మన్ బక్కి వెంకటయ్య ఎస్సై జగదీష్ తో చరవాణిలో మాట్లాడి, కులవివక్షతను చూపించడం సరైంది కాదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం సందీప్ కి న్యాయం చేస్తామని హామినిస్తూ విచారణ కై ఖమ్మం సిపి సునీల్ దత్ ను విచారణకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గోవింద గురులింగం, పిడియాల రామయ్య, కొమ్ము పూలే, పోలేపొంగు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మున్నేరు వరద ముప్పుకు ముందస్తు ప్రణాళిక

ఖమ్మం రూరల్ ప్రభాతవార్త:



మున్నేరు వరద ముప్పు విపత్తు నిర్వహణ, కోసం ముందస్తు గా ప్రణాళిక ప్రకారం మాన్యువల్ రూపొందించుటకు సోమవారం ఎంపీడీవో కార్యాలయం తహసీల్దార్ పిల్లి రాంప్రసాద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం. జరిగినది. ఈ సమావేశం లోఎదులాపురం మునిసిపల్ కమీషనర్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎదులాపురం మున్సిపాలిటీలో మున్నేరు వరద ముంపు ప్రాంతాన్ని ఐదు సెక్టార్ లుగా విభజించి ఐదు గెజిటెడ్ అధికారులను సెక్టోరియల్ అధికారులను నియమించి, ప్రతి సెక్టార్ కి అన్ని శాఖల అధికారుతో పాటుగా గజ ఈతగాళ్లతో కూడిన ఒక టీం ని తయారు చేయడం జరిగిందన్నారు.. ముంపు ప్రాంత ప్రజలను అలెర్ట్ చేయడం, వారిని పునరావాస కేంద్రాలకు తరలించడం, పునరావాస కేంద్రం నిర్వహణ, వరదలో చిక్కుకొన్న వారిని రక్షించడం, రహదారులను బ్లాక్ చేయడం లాంటి వి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఇరిగేషన్ డి ఈ, లీశిదీవీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు జీలుగులు, జనుములు పంపిణీ

నేలకొండపల్లి, మే 26 ప్రభాతవార్తః



రైతులకు అవసరమైన జీలుగులు, జనుములను సోమవారం నాచేపల్లి గ్రామ ప్రాధమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి కోఆపరేటివ్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ ఇందు, ఫీల్డ్ఆఫీసర్, నాగే ంద్రప్రసాదు, నాచేపల్లి పిఏసిఎస్ సిఇవో వీరబాబు, సొసైటీ వైస్‌చైర్మన్ రేగళ్ళ రవి, డైరక్టర్‌లు నల్లాని మల్లిఖార్జున్‌రావు, పొన్నం శివరాజు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలి

**-వ్య.కా.స. జిల్లా ఉపాధ్యక్షుడు కేవి రామిరెడ్డి డిమాండ్**



నేలకొండపల్లి, మే 26 ప్రభాతవార్తః

వ్యవసాయ కూలీలు అందరికి ఏడాదికి రూ.12వేలు ఆర్ధిక సహాయంను ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కేవి రామిరెడ్డి డిమాండ్ చేసారు. సోమవారం మూటాపురం, బిలియాతండా, కొరట్లగూడెం గ్రామాలలో ఉపాధి కూలీలు పని చేసే ప్రదేశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్బంగా ఉపాధి కూలీలను ఉద్దేశించి కేవి రామిరెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పనితో సంభందం లేకుండా భూమి లేని నిరుపేదలు అందరికి రూ.12వేలు ఆర్ధిక సహాయంను అందచేయాలని ఆయన చెప్పారు. 60 ఏళ్ళు దాటిన వృద్దులకు, వికలాంగులకు ఉపాధి హామీ పనిని గ్రామం దగ్గరే చూపించాలని ఆయన చెప్పారు. కూలీలు అందరికి సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలని, ఇల్లు లేని నిరుపేదలైన కూలీలకు కేం ద్ర ప్రభుత్వం ఇంటి నిర్మాణానికి రూ.10లక్షలు మంజూర్ చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఉపాధి హామీ పనిలో ఫీల్డ్ అసిస్టెంట్‌లను పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని ఆయన అన్నారు. ఉపాధి పని దగ్గర కూలీలకు ప్రమాదం జరిగితే ఉచిత వైద్యంతో పాటు రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు పడిశాల పుణ్యవతి, శాంతి, బెల్లం లక్ష్మీ, ఇంటూరి అశోక్, ఏలూరి కోదండరామారావు, చిన్ని, మంకెనపల్లి నర్సింహరావు, షేక్.పాషా, భూక్య జ్యోతి, వెంకటరాములు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అవసరమైన విత్తనాలను సబ్సిడీ పై ఇవ్వాలి

**-మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్**

నేలకొండపల్లి, మే 26 ప్రభాతవార్తః



ప్రస్తుతం వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు అవసరమైన అన్ని రకాల విత్తనాలను ప్రభుత్వం వెంటనే సబ్సిడీ పై అందచేయాలని, అర్హులైన నిరుపేదలు అందరికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూర్ చేయాలని నేలకొండపల్లి మండల బిజేపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేసారు. ఈ మేరకు సోమవారం నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఓరుగంటి వెంకటేశ్వర్లుకు ఆయన వితనిపత్రం అందచేసారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా, మండలనాయకులు మన్నె కృష్ణారావు, బాజా రామకృష్ణ, కాళంగి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ద్రోహులు ఇచ్చిన సమాచారంతోనే ఎన్‌కౌంటర్

### మాడ్ ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టుల సంచలన లేఖలు విడుదల

### అగ్రనేత కేశవరావును పట్టుకుని కాల్చి చంపారు

### మా నాయకుడిని కాపాడుకోవడంలో మేము విఫలం అయ్యాం

### పథకం ప్రకారమే సెర్చ్ ఆపరేషన్

### 20వేల మంది బలగాలు చుట్టుముట్టాయి

### 10 గంటల్లో ఐదు సార్లు ఎదురుకాల్పులు జరిగాయి

### మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి వికల్ప్

**చర్ల, ప్రభాతవార్త :**
ఈ నెల 21న నారాయణపూర్ జిల్లా మాడ్ ఏరియాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతో సహా 26 మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో హతమైన సంఘటన తెలిసిందే. ఈ ఎన్‌కౌంటర్‌పై ఇప్పటికే భిన్న కథనాలు వినిపించాయి. కాగా ... ఎన్‌కౌంటర్ జరిగిన ఐదు రోజుల తరువాత మావోయిస్టులు పత్రికలకు సంచలన లేఖ విడుదల చేశారు. మావోయిస్టు కేంద్ర అధికార ప్రతినిధి వికల్ప్ పేరిట విడుదల అయిన లేఖలో పలు విధాలుగా పేర్కొన్నారు. మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావును సజీవంగా పట్టుకుని కాల్చి చంపారని, మా నాయకుడిని కాపాడుకోవడంలో మేము విఫలమయ్యామని ఆరు నెలలుగా మాడ్ ప్రాంతంలో కేశవరావు ఉన్నట్లు నిఘా వర్గాలకు సమాచారం ఉందన్నారు. కేశవరావు టీంలో ఉన్న ఆరుగురు ఇటీవల లొంగిపోయారని, లొంగిపోయిన ద్రోహులు ఇచ్చిన సమాచారంతోనే ఈ ఎన్‌కౌంటర్ జరిగిందన్నారు. యూనిఫైడ్ కమాండ్ సభ్యులు రిక్కితో సహా పలువురు ద్రోహం చేయడంతోనే మా అగ్రనాయకుడిని పోగొట్టుకున్నామని అన్నారు. ఎన్‌కౌంటర్‌కు ఒక రోజు ముందు నుంచి 20వేల మంది బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టాయని, 60 గంటల పాటు మమ్మల్ని నిర్బంధించి 10 గంటల్లో 5 ఎన్‌కౌంటర్‌లు జరిగినట్లు ఆయన లేఖలో పేర్కొన్నారు. కేశవరావును కాపాడుకునేందుకు 35 మంది పార్టీ సభ్యులు ప్రాణాలు అడ్డుపెట్టగా ఏడుగురు సురక్షితంగా బయటపడ్డారని తెలిపారు. నేను ఇప్పటికే కాల్పుల విరమణ ప్రకటించి నేటికి ఎలాంటి కాల్పులు జరపలేదని, పాక్‌తో కాల్పుల విరమణ జరిపిన కేంద్ర ప్రభుత్వం మాతో శాంతి చర్చలు జరిపేందుకు ఎందుకు సిద్ధంగా లేదని ప్రశ్నించారు. కేశవరావును సురక్షిత ప్రాంతానికి తరలించేందుకు బలగాలు ప్రయత్నించినా మమ్మల్ని వదిలేందుకు విడిచి వెళ్ళేందుకు ఒప్పుకోలేదన్నారు. నాయకుడు అనే వాడు ముందుండి నడిపించాలని మాతో అని అనంతరం జరిగిన కాల్పుల్లో పోరాడి నేలకొరిగారని తెలిపారు.


भारत की कम्युनिस्ट पार्टी (माओवादी)
दंडकारण्य स्पेशल जोनल कमेटी
प्रेस वक्तव्य

ఎన్‌కౌంటర్‌లో వీరమరణం పొందిన వారిలో సీసీ స్టాఫ్ రాష్ట్ర కమిటీ స్థాయి కామ్రేడ్ నాగేశ్వరరావు అలియాస్ మధు, అలియాస్ జంగు నవీన్, సీసీ సిబ్బంది సంగీత, భూమిక, వివేక్, సీపీ వైపీసీ కార్యదర్శి కామ్రేడ్ చందన్ అలియాస్ మహేష్, సంజంతి, గుడ్డు రమే, కమల్, లాలస్నో, ఎల్.రాజేష్, రవి, సునీల్, సరిత, రేష్మా, రాజు, జమున, గీత, అంగి, సంకీ, భద్రు, నీలేష్, సంజు, అను సహచరులం దరికి మా దండకారణ్యం స్పెషల్ కమిటీ తరుపున ఘన నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు. ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన అమరవీరుల జ్ఞాపకార్థం షాకీద్ మృతి సభను నిర్వహించాలని, మరియు వారి అత్యున్నత ఉద్దేశ్యాలను నెరవేర్చాలని దృఢ సంకల్పంతో పోరాట మార్గంలో ముందుకు సాగాలని, దేశంలోని పౌరులకు, పార్టీకు, పీఎల్‌జీఏ శ్రేణులకు, ప్రపంచ శ్రామిక ప్రజలకు, విప్లవ కారులకు, విప్లవ సంస్థలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వం కుట్రలో భాగంగా జరిగిన ఈ క్రూరమైన ఊచకోతను తీవ్రంగా ఖండించాలని అన్నారు. ఆపరేషన్ కగార్ పేరుతో జరుగుతున్న ఈ మారణహోమం వెనుక ప్రభుత్వం నిజ మైన ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకోవాలని దండకారణ్యంలో ఉన్న వనరులను కార్పొరేట్ సంస్థలను దోచి పెట్టేందుకే ప్రభుత్వం చేస్తున్న కుట్రలో భాగమే ఈ ఆపరేషన్ కగార్ అన్నారు. పర్యావరణాన్ని వనరులను కాపాడడానికి ప్రాణత్యాగం చేయడానికి సిద్ధంగా ఉన్న నిజమైన దేశభక్తులకు అభినందనలు అని తెలిపారు. దేశాన్ని పాలించే వ్యక్తులు పెద్ద పెద్ద కార్పొరేట్‌లు ప్రజాస్వామ్యవాదులకు మధ్య ఉన్న సంబంధాలను ప్రజలందరూ అర్థం చేసుకోవాలని వారికి అవసరం అయినప్పుడెల్లా ఈ ప్రజల కోసం అలాంటి ప్రణాళికలు సిద్ధం చేస్తుంటారని విమర్శించారు. నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్‌పై భిన్న వాదనలు వినపడిన నేపథ్యంలో మావోయిస్టు కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి వికల్ప్ పేరిట లేఖ విడుదల కావడంతో ఎన్‌కౌంటర్‌పై ఘటనపై సందిగ్ధత వీడింది.



## మాఢ్ ఎన్ కౌంటర్ మృతులకు అంత్యక్రియలు

### పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహణ

### కుటుంబ సభ్యులకు మృతదేహాలు అప్పగించని పోలీసులు

### కోర్టు ఉత్తర్వులు ధిక్కరణ..?

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణ పూర్ జిల్లా మాడ్ ఏరియాలో ఈ నెల 21 న జరిగిన ఎన్ కౌంటర్ లో మృతిచెందిన మావోయిస్టులకు నారాయణ పూర్ జిల్లా పోలీసులు సోమవారం అంత్యక్రియలు నిర్వహించి సంచలనం కలిగించారు.ఈ ఎన్ కౌంటర్ లో మృతిచెందిన మావోయిస్టు అగ్రనేత కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మృతిచెందిన సంఘటన తెలిసిందే..కేశవరావు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించాలని మానవ హక్కుల సంఘాలు ప్రజా సంఘాలు చేసిన విజ్ఞప్తిని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం పోలీసులు పట్టించుకోలేదు..దీంతో కుటుంబ సభ్యులు కోర్టు ఆశ్రయించారు.కోర్టు ఉత్తర్వులను కూడా తోసిపుచ్చి ఎన్ కౌంటర్ మృతదేహాలకు దహన సంస్కారాలు నిర్వహించడం సంచలనం కలిగించింది.మృతదేహాల కోసం బంధు మిత్రులు కుటుంబ సభ్యులు నారాయణ పూర్ జిల్లా ఎస్పీ కార్యలయం ఎదుట ఆందోళన సైతం నిర్వహించారు.సాధారణంగా ఎన్ కౌంటర్ జరిగిన తర్వాత మృతదేహాలను గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరుగుతుంది. మృతదేహాల కోసం కుటుంబ సభ్యులు ఎవరైనా వస్తారా అని నిర్దిష్ట సమయం కోసం ఎదురుచూసిన దాఖలాలు ఉన్నాయి.అప్పటికీ ఎవరూ రాకపోతే పోలీసులే దహన సంస్కారాలు నిర్వహించడం జరుగుతుంది.కానీ నేడు ఆ పరిస్థితి కనిపించలేదు.ఎన్ కౌంటర్ మృతుల కోసం కుటుంబ సభ్యులు వచ్చినా వారికి మృతదేహాల అప్పగించడంలో పోలీసులు ఎందుకు నిరాకరించారో అన్న సందేహాలు మేధావులు విప్లవకారులు మావన హక్కుల సంఘాల నుండి ఉత్పన్నం అవుతున్న ప్రశ్న...?

## సుప్రీం కోర్టును ఆశ్రయించనున్న నంబాల కుటుంబ సభ్యులు


### నంబాల మృతదేహానికి దహన సంస్కారాలు చేసిన పోలీసులు

మరో 7 గురి మృతదేహాలకు అంత్యక్రియలు పూర్తి మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మృత దేహంతో పాటు మరో ఏడుగురి మృతదేహాలకు నారాయణ్ పూర్ పోలీసులు సోమవారం దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ నెల 21న ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని నారాయణ్ పూర్ జిల్లా గుండెకోట్ అటవీప్రాంతంలో భద్రతా బలగాలు మావోయిస్టుల నడుమ జరిగిన ఎదురుకాల్పుల్లో నంబాలతో సహా 28 మంది మావోయిస్టులు మృతిచెందిన సంగతి తెలిసిందే ఎన్ కౌంటర్ తర్వాత మృత దేహాలను నారాయణ్ పూర్ జిల్లా కేంద్రానికి తరలించారు. మావోయిస్టు బంధువులు మృతదేహాల కొరకు నారాయణ్ పూర్ వెల్లగా కొన్ని మృతదేహాలను వారి బంధువులకు అప్పగించారు. కేశవరావు తో పాటు మరికొంత మంది మృతదేహాలను భద్రతా బలగాలు వారి బంధువులకు అప్పగించలేదు. సోమవారం మృతదేహాలకుహన సంస్కారాలు పోలీసులే నిర్వహించడం వివాదంగా మారింది. కేశవరావు సోదరుడు రాంప్రసాద్ తో పాటు సామాజిక కార్యకర్త బేలా బాటియా పోలీసుల చర్యను తీవ్రంగా ఖండించారు. మానవహక్కులను ఉల్లంగించారని దుయ్యబట్టారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పును ఉల్లంగించారని ఆరోపించారు. తన సోదరుని మృత దేహాన్ని తమకు చూపించలేదని నంబాల సోదరుడు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ విషయమై సుప్రీంకోర్టు కు వెల్లనున్నట్లు తెలిపారు.

---

## లైసెన్సుడ్ సర్వేయర్ల శిక్షణా తరగతులు ప్రారంభించిన కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**కొత్తగూడెం, మే 26 – ప్రభాతవార్త:**
కొత్తగూడెం యూనివర్సిటీ ఆఫ్ మైనింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన లైసెన్సు సర్వేయర్ల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి చట్టం లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే చేయడం కోసం లైసెన్స్ సర్వేయర్లుగా ఎంపికైన 426 మంది అభ్యర్థులకు ఈరోజు నుండి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు.






ఎంపికైన అభ్యర్థులు శిక్షణను సద్వినియోగం చేసుకొని రాణించాలని సూచించారు.ప్రభుత్వ కొత్త భూ రికార్డుల చట్టాన్ని సక్రమంగా అమలు చేయడానికి ఈ శిక్షణ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అభ్యర్థులకు మొత్తం 50 రోజుల పని దినాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శిక్షణలో భాగంగా అభ్యర్థులను రెండు బ్యాచులుగా విభజించి ఉదయం పూట థియరీ తరగతులు నిర్వహిస్తారని, మధ్యాహ్నం క్షేత్రస్థాయికి తీసుకువెళ్లి సర్వేపై శిక్షణ ఇస్తారని తెలిపారు. శిక్షణ తరగతులకు హాజరైన అభ్యర్థుల విద్యా అర్హతకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లను ప్రత్యేక కౌంటర్ల ద్వారా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ అభ్యర్థులకు సర్వేకు సంబంధించిన గొలుసులు, క్రాస్ స్టాఫ్, క్యాలిక్యులేటర్, స్కేల్, పెన్సిల్, నోట్ బుక్స్ తో పాటు స్టడీ మెటీరియల్ కు సంబంధించిన కిట్లను అందించారు. శిక్షణ పూర్తయిన అనంతరం శిక్షణ పొందిన సర్వేయర్లకు లైసెన్సులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా మైనింగ్ కళాశాల ఏడి శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాస్ మరియు మైనింగ్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.